సీమవార్త

రాయల సీమ



అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4

గురువారం 19 నవంబర్ 2026

ఇంటింటికి పేదలకు పానీ..!!

.....ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం.

.....మారెంపల్లి కాలనీలో ఉచిత శుద్ధజల కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని.

.....అందరి సహకారంతో కళ్యాణదుర్గం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం

కళ్యాణదుర్గం, నవంబర్ 18, సీమవార్త:



పట్టణంలోని ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన, శుద్ధమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.పట్టణంలోని 8, 9వ వార్డుల పరిధిలోని మారెంపల్లి కాలనీలో ఎస్సార్సీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శుద్ధజల కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడిన మున్సిపల్ కౌన్సిల్ సహకారంతో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ కళ్యాణదుర్గం పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రస్తుతం పల్లెను తలపిస్తున్న పట్టణాన్ని అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుట్టా లక్ష్మీ తిమ్మరాజు, స్థానిక కౌన్సిలర్లు సునీత సంగప్ప, వనం అమృత, ఇతర పట్టణ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు

అడ్డంగా దొరికిన... “కమర్షియల్” కృష్ణవేణి..!!

...రూ, 10 వేలు లంచం తీసుకుంటూ కెమెరాకు చిక్కిన వైనం.

.....పురం లో...కమర్షియల్ టాక్స్ అధికారి సస్పెన్షన్.

హిందూపురం: నవంబర్ 18 సీమవార్త.



హిందూపురం కమర్షియల్ టాక్స్ అధికారి పై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు.గత రెండు రోజుల క్రితం ఓ వ్యాపారి వద్ద రూ.10 వేలు లంచం తీసుకుంటూ హిందూపురం సీటీఓ కృష్ణవేణి కెమెరాకు చిక్కింది. ఈ విషయం పలు మీడియాలో వైరల్ అయింది. వ్యాపారి నుంచి నెలసరి మామూళ్లుగా రూ. 10వేలు సీటీఓ కృష్ణవేణి తీసుకున్నట్లు విచారణ చేస్తూ ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు.సీటీఓ కృష్ణవేణి వ్యాపారి వద్ద ఉత్తర్వులు జారీ చేసేందుకు లంచం తీసుకుంటున్న వ్యవహారం సెల్ ఫోన్లో చిత్రీకరించిన ఆ వ్యాపారి వీడియో వైరల్ చేశారు. వీడియో మీడియాలో వైరల్ కావడంతో ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు.సీటీఓ కృష్ణవేణి బాహాటంగానే లంచాలు తీసుకుంటున్నారని, ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలని వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులకు హిందూపురం ఫిర్యాదులు చేశారు. ఫిర్యాదులు చేయడంతో వ్యవహారం సీరియస్ మారింది. దీంతో ఉన్నతాధికారులు రంగంలో దిగి విచారణ చేపట్టి చర్యలు రేపటినట్లు తెలుస్తోంది.

పరిషత్ విజేతలతో పరిటాల సునీత..!!

....ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికలపై ఎమ్మెల్యే పరిటాల సునీత దిశానిర్దేశం

...నూతన ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులతో కీలక భేటీ

....ప్రమాణ స్వీకరణ , ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికలపై సమీక్ష

...అత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల నేతలకు కీలక సూచనలు

....టీడీపీలోకి అత్మకూరు మండలం సనప వైసీపీ ముఖ్య నేతలు



సాయి నామ స్మరణతో..... పులకించిన పుట్టపర్తి..!!



....బాబా 101వ జయంతి వేడుకలకు వైభవంగా శ్రీకారం చుట్టిన ఆర్.జె.రత్నాకర్

....మహా రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

...భజనలు, వేదమంత్రాలతో శోభాయమానంగా ప్రశాంతి నిలయం

....మహాసమాధి దర్శనం...భక్తులకు అన్నప్రసాద వితరణ.

పుట్టపర్తి,నవంబర్ 18 (సీమవార్త బ్యూరో) :

ప్రేమకు ప్రతిరూపం, మానవసేవే మాధవసేవ అని ప్రపంచానికి చాటిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 101వ జయంతి మహోత్సవాలకు పుట్టపర్తిలో అంగరంగ వైభవంగా శ్రీకారం చుట్టారు. బుధవారం నిర్వహించిన మహా రథోత్సవంతో పురవీధులన్నీ సాయినామ స్మరణతో మార్మోగాయి. దేశవిదేశాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ప్రశాంతి నిలయం దివ్యశోభను సంతరించుకుంది. పట్టణమంతా రంగురంగుల అలంకరణలు, పచ్చని తోరణాలు, మంగళవాయిద్యాలతో పండుగ శోభను సంతరించుకుంది. ఎటుచూసినా భక్తుల సందడి, ఎక్కడ చూసినా భజన సంకీర్తనలు, వేదపండితుల మంత్రోచ్ఛారణలతో పుణ్యక్షేత్రం భక్తిరసంతో పరవశించింది. జయంతి వేడుకల్లో భాగంగా సత్యనారాయణ స్వామి వ్రతం, సీతారాముల కల్యాణోత్సవం, వేణుగోపాలస్వామి మహాభిషేకం, బాబా వారి వ్రతం భక్తిశ్రద్ధలతో జరిగాయి. అనంతరం సీతారామలక్ష్మణులు, హనుమంతుడి పల్లకిసేవ, వేణుగోపాలస్వామి ఊరేగింపు నిర్వహించారు. బాబా వారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన మహా రథంపై ప్రతిష్ఠించి రథోత్సవాన్ని ప్రారంభించారు. వేడుకలకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె. రత్నాకర్, ట్రస్ట్ సభ్యులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. సత్యమ్మ దేవాలయం నుంచి ప్రారంభమైన మహా రథయాత్రను ఎమ్మెల్యే పల్లె - మిగతా3లో

కూటమి ధర్మం దారి తప్పింది.. అందుకే పోటీ.

స్థానిక పంచాయతీ ఎన్నికల్లో గోరంట్ల మండలం లో బిజెపి స్వతంత్ర పోటీ.

పంచాయతీల్లో సర్పంచులుగా పోటీ. గోరంట్ల మేజర్ పంచాయతీలో.... 11 వార్డులకు అభ్యర్థుల ప్రకటన.

అధికార పార్టీ గుర్తించనందుకే... స్వతంత్రంగా ఎన్నికల బరిలోకి.

బీజేపీ కి ఒక్క ఎంపీటీసీ ఇచ్చారు....వాళ్లే ఓడించారు. పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రకటించిన.... బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ.





గోరంట్ల నవంబర్ 18 సీమ వార్త స్థానిక పంచాయతీ ఎన్నికల్లో కూటమి నేతల మధ్య సయోధ్య కుదరక రాష్ట్ర ప్రభుత్వంలో బిజెపికి పొత్తు ఉన్నప్పటికీ ఐదు శాతం సీట్లు కేటాయించాలన్న నిబంధన ఉన్నప్పటికీ ఆ పోతు ధర్మాన్ని మరచి తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక ఎన్నికల్లో బిజెపికి ఒక్క సర్పంచ్ స్థానం కూడా ఇవ్వకుండా మొండి చెయ్యి చూపుతున్నారని మండిపడ్డారు గోరంట్ల మండల భారతీయ జనతా పార్టీ నాయకులు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించి గోరంట్ల మండలంలో 7 పంచాయతీల్లో సర్పంచ్ లు గాను గోరంట్ల మేజర్ పంచాయతీలో 11 వార్డులలో బిజెపి అభ్యర్థులు పోటీ చేయబోతున్నట్లు పేర్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ తో పాటు బిజెపి సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మేదర శ్రీనివాసులు, మాజీ మండల కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ పూల గంగాధర్, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ నరసింహులు, మారుతి ప్రసాద్, వెంకటాచలం, కొర్రు ఆంజనేయులు, హరీష్ తదితరుల నేతృత్వంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ గోరంట్ల మండలంలో పొత్తుధర్మం పాటించినప్పటికీ గోరంట్ల మండలంలో బిజెపికి ఒక సర్పంచ్ సీటు కూడా ఇవ్వకపోవడం పార్టీ కార్యాలయం లోకి వెళితే అక్కడ గౌరవం దక్కే పరిస్థితి కూడా లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షులు పార్టీ జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ గోరంట్ల మండల వ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమయ్యామని ఇందులో భాగంగా 8 పంచాయతీల్లో సర్పంచులు గాను 14 వార్డు మెంబర్లలో గోరంట్ల మేజర్ పంచాయతీలోనూ విధులేని పరిస్థితిలో పోటీ చేయడానికి సిద్ధమయ్యామని తెలిపారు.

గోరంట్ల మండలంలో పోటీ చేయబోవు అభ్యర్థుల వీళ్లే....

ఈ పోటీల్లో భాగంగా గోరంట మైధిర పంచాయతీ నుంచి సర్పంచిగా నరసింహులు, గౌని వారి పల్లి నుంచి లక్ష్మి రెడ్డి, వానవోలు నుంచి బాలకృష్ణ, వానవోలు తండా నుంచి జయరాం నాయక్, మల సముద్రం నుంచి నరసింహులు, గంగంపల్లి నుంచి పూల గంగాధర్, కరావులపల్లి తండా నుంచి హేమ సుందర్ లు సర్పంచులుగా బరిలో దిగుతున్నట్లు తెలిపారు. అలాగే గోరంట్ల మేజర్ పంచాయతీలో ఒకటవ బ్లాక్ నుంచి ఈశ్వర్ రెడ్డి, రెండవ బ్లాక్ నుంచి హరీష్ బాబు, మూడవ బ్లాక్ నుంచి లక్ష్మీనారాయణ , నాల్గవ బ్లాక్ నుంచి షబ్బీర్, ఐదవ బ్లాక్ నుంచి శ్రావణి, ఆరవ బ్లాక్ నుంచి అంబే రజిత, ఎనిమిదవ బ్లాక్ నుంచి సాయినాథ్ రెడ్డి, 11వ బ్లాక్ నుంచి ఎం శ్రీనివాసులు, 12వ బ్లాక్ నుంచి గాండ్ల మారుతి, 17 వ బ్లాక్ నుంచి కొర్రు ఆంజనేయులు, 18వ బ్లాక్ నుంచి శంకర్ రెడ్డి, 20వ బ్లాక్ నుంచి చలపతి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 21న అభ్యర్థులతో నామినేషన్లు వేయించబోతున్నట్లు మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటులో బిజెపి కూడా భాగస్వామ్యంగా ఉందని అయితే అలాంటి తరుణంలో గోరంట్ల మండలంలో ఒక్క సర్పంచ్ స్థానాన్ని కూడా బిజెపి ఒక పోవడం దారుణమని మా పార్టీ ఉనికి కోసం స్వతంత్రంగా పోటీ చేసే పరిస్థితి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోటీ చేస్తున్న అభ్యర్థుల తో పాటు శంకర , కాటేపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి భూ సర్వే పై ప్రత్యక్ష నిఘా.

...రైతు భూ వివరాలు ఆన్ లైన్ లో ఖచ్చితత్వంతో ఉండాలి. .... రింగ్ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన... పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్.

... గోరంట్ల పోలింగ్ కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించిన వైనం. .... పాల్గొన్న తాసిల్దార్ మధు నాయక్,ఎంపీడీవో కమలాబాయి.

గోరంట్ల నవంబర్ 18 సీమ వార్త పెనుకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి టి. ఆనంద కుమార్ గోరంట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో రీసర్వే భాగంగా గౌనివారిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న జాయింట్ ఎల్పీఎం పనులను మరియు గోరంట్ల గ్రామంలో చేపడుతున్న వెక్టరైజేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గౌనివారిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న జాయింట్ ఎల్పీఎం ప్రక్రియను, గోరంట్ల గ్రామంలో చేపడుతున్న వెక్టరైజేషన్ పనుల పురోగతిని ఆర్డీఓ గారు క్షేత్రస్థాయిలో సమీక్షించారు. సంబంధిత గ్రామ సర్వేయర్లు మరియు అధికారులకు పలు సూచనలు చేస్తూ, రీసర్వేకు సంబంధించిన అన్ని పనులను నిర్దేశించిన గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం, గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గోరంట్ల మండలంలోని గోరంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను మరియు కౌంటింగ్ హాల్‌ను ఆర్డీఓ గారు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో గోరంట్ల తహసీల్దార్ మధు నాయక్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి కమలా భాయ్, రేరాజు మరియు గోరంట్ల మండల సర్వేయర్ కోదండపాణి తదితరులు పాల్గొన్నారు.



మాదక ద్రవ్యాల వాడకం.. మానవాళికి ముప్పు.

....మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు.

... శ్రీకృష్ణదేవరాయ జూనియర్ కాలేజీలో ప్రత్యేక కార్యక్రమాలు.



గోరంట్ల నవంబర్ 18 సీమ వార్త స్థానిక శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కళాశాల, ఎస్ పీ వి యం డిగ్రీ కళాశాల మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్స్ విజయలక్ష్మి, భక్తవత్సలంల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సెక్రటరీ జీబి విశ్వనాధ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ అజాద్, బాల మోహన్ మరియు దోని మోహన్ ల పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి విశ్వనాధ్ ప్రసంగిస్తూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యార్థి దశలో మాధకద్రవ్యాల ప్రభావం పడకుండా క్రమశిక్షణతో ఇష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశలను ఆశయాలను దృష్టిలో ఉంచుకుని ఉన్నత విద్యను అభ్యశించి ఉద్యోగ అవకాశలు పొంది అటు కుటుంబాలకు ఇటు చదివిన కళాశాలలకు మంచి పేరు తీసుకుని రావాలని తెలియజేసారు. అనంతరం ప్రిన్సిపాల్ భక్తవత్సలం ప్రసంగిస్తూ మాధకద్రవ్యాలకు బానిసలు కావడం వలన జీవితాలు నాశనం అవడమే కాకుండా సమాజంలో విలువలను కోల్పోతారు. గుట్కా, జరదా, పోగాకు, కోకైన్, హెరాయిన్, గంజాయి, మరియు మత్తు పానీయాలకు దూరంగా ఉండి యువత మాధకద్రవ్యాల రహిత ఆంధ్రప్రదేశ్ ను నిర్మించడానికి చైతన్యవంతులై సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గోసంరక్షణకై....గోశాల పశువులకు వైద్య పరీక్షలు.

... పర్యవేక్షించిన ఆలయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దేవి స్వామి.



గోరంట్ల నవంబర్ 18 సీమ వార్త మండల పరిధిలోని గుమ్మయ్యగారిపల్లిలో వెలసిన శ్రీ మారెమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న శ్రీ మారెమ్మ దేవి గోశాలలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందజేశారు. శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి ఆధ్వర్యంలో గోశాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గోరంట్ల ప్రభుత్వ పశువైద్య ఆసుపత్రికి చెందిన వైద్యులు డాక్టర్ దినేష్ రెడ్డి, డాక్టర్ భాషా ఆధ్వర్యంలోని వైద్య బృందం గోశాలలోని పశువులను పరీక్షించి, వాటి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. అవసరమైన మందులను అందజేశారు. ఈ సందర్భంగా గోశాలలోని పశువుల ఆరోగ్య పరిరక్షణకు సహకరించిన పశువైద్యుల బృందానికి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చలో డిల్లీ జయప్రదం చేయాలనీ జీపు జాతా

.... పిలుపునిచ్చిన సిఐటి జిల్లా కార్యదర్శి పెడబల్లి బాబా, మండల కార్యదర్శి కమల్ భాష.



గోరంట్ల నవంబర్ 18 సీమ వార్త. గోరంట్లమండల బస్టాండు వద్ద నిర్వహించడం జరిగింది. కేంద్రంకార్మికుల కనీసవేతనం 42వేలు పెంచాలని 4లేబర్ కొడ్స్ రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దుచేసి బడా బడా కార్పొరేట్లో పారిశ్రామిక వర్గాలకు అనుకూలంగా చట్టాలను తీసుకురావడం జరిగింది. దీనివల్ల కార్మికులకు తీవ్రంగా నష్టపోతారు చలో ఢిల్లీ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా లక్షలాదిమంది ఉద్యమనికి శ్రీకారం చుడుతున్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మికుల శ్రమను గుర్తించి కార్మిక సమస్యలు పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పెడపల్లి బాబా, సిఐటియు మండల కన్వీనర్ కమల్ భాష, రమేష్, సివిల్ సప్లై అమాలి యూనియన్ జిల్లా కార్యదర్శి నాగరాజ్, రాము, కిరణ్, సివిల్ సప్లై హమిలి యూనియన్ నాయకులు గంగాధర్,బాబు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు ప్రమీల, సువర్ణ రేఖ, మంజుల, నారాయణమ్మ, గాయత్రి భాను తదితరులు పాల్గొన్నారు

మానవత్వం చాటుకున్న... "మానవతా" టీం.

.....బ్రెయిన్ క్యాన్సర్ విద్యార్థికి ఆపన్న "మానవతా"హస్తం.



గోరంట్ల నవంబర్ 18 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల మండలం చెట్లమొరం పల్లి గ్రామానికి చెందిన గగన్ సాయి అనే విద్యార్థి బ్రెయిన్ క్యాన్సర్ తో బాధపడుతున్న విషయాన్ని పత్రికల ద్వారా తెలుసుకున్న మానతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆ విద్యార్థి కి ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో సంస్థలోని సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,వైసీ భాస్కర్ రెడ్డి, రాజేష్, సాయి సూపర్ మార్కెట్ రాజారెడ్డి, ప్రిన్సిపాల్ భక్తవత్సలం, ట్రెజరర్ శివ ప్రకాష్, హర్షవర్ధన్ రెడ్డి, ఆర్యవైశ్య యువజన సెక్రటరీ తిరుపాల్, దివాకర్, మహబూబ్ బాషా, జూ చందు, హిందూపూర్ బ్లడ్ బ్యాంకు సాయి, ఫోటోగ్రాఫర్ సురేష్, అనిల్ రెడ్డి తదితరుల దాతృత్వంతో మరియు మానవతా సంస్థ గోరంట్ల శాఖ నుంచి మొత్తం కలిపి 25 వేల రూపాయల నగదును విద్యార్థి గగన్ సాయి తల్లిదండ్రులకు యూపీఐ ద్వారా అబ్బాయి వాళ్ళ మామ నంజుందప్ప గారికి అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ దామోదర్ రెడ్డి, జిల్లా సభ్యులు అదినారాయణ, సంస్థ సభ్యులు కిష్టప్ప, దివాకర్, హర్షవర్ధన్ రెడ్డి, రమేష్, పెద్దారెడ్డి, రాజేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

తొలిరోజు ఏడు నామినేషన్లు దాఖలు

మరో రెండు రోజులు గడువు



ఓబుళదేవరచెరువు (నవంబర్19)సీమవార్త: స్థానిక సంస్థల సర్పంచు ఎన్నికల్లో భాగంగా తొలిరోజున కేవలం ఏడు నామినేషన్లు మాత్రమే దాఖలు అయ్యాయి. నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ఓడిసి, కొండకమర్ల, ఇనగలూరు, అల్లాపల్లి గ్రామ సచివాలయాల్లో నామినేషన్ల కట్టర్లు ఏర్పాటు చేశారు. ఓడిసిలో కాంగ్రెస్ పార్టీ మద్దతు సర్పంచు అభ్యర్థిగా టి.కె.షర్మిల, డబురువారిపల్లిలో రెండు, శేషయ్య గారి పల్లి తండాలో రెండు నామినేషన్లు, ఇనగలూరులో ఒక్కరు చొప్పున నామినేషన్ దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారులు తెలిపారు. అయితే ఇంకా గురువారం, శుక్రవారం కూడా నామినేషన్లకు గడువు ఉండడంతో తొలిరోజు ప్రధాన పార్టీ మద్దతుదారులు ఎవరు నామినేషన్లు వేసేందుకు రాలేదు. అలాగే మండలంలోని కొన్ని గ్రామపంచాయతీలకు సంబంధించి సర్పంచ్ అభ్యర్థులు ఎవరో అనేది ఇంకా తేలలేదు అని తెలుస్తోంది. మరో రెండు రోజుల్లో మండల వ్యాప్తంగా సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్లు సంపూర్ణంగా మెజార్టీ వేసే అవకాశం ఉంది.

స్పాట్ , మేనేజ్మెంట్ కోటా అడ్మిషన్ దరఖాస్తు చేసుకోండి..

ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్

ధర్మవరం నవంబర్ 18 సీమ వార్త : పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డు నందు గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ కంప్యూటర్స్, బిసియే, బీబీఏ ,బీఎస్సీ బోటనీ గ్రూపుల నందు స్పాట్ , మేనేజ్మెంట్ కోటాలో చేరుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ కరణం హర్ష వర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కోటాలో చేరిన విద్యార్థులకు ప్రభుత్వ రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్ నకు అనర్హులు అని, వారి ఫీజులను వారే చెల్లించుకోవాల్సి ఉంటుంది అని తెలిపారు. మరిన్ని వివరాలకు 9912679876 లేదా 9052984089 నంబర్లకు సంపాదించవచ్చు నని తెలిపారు.



హిందూపురం మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికకు ఏర్పాట్లు.

హిందూపురం: నవంబర్ 18 సీమ వార్త. హిందూపురం మండలంలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో తదుపరి దశలో భాగంగా 19 తేదీ ఉదయం 10 గంటలకు మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిం దని ఎంపీడీవో దామోదరమ్మ తెలియజేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మరియు సజావుగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియలో ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులు పాల్గొని నిర్ణీత విధానం ప్రకారం మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కో-ఆప్షన్ సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుందన్నారు.

నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి.

- చట్టబద్ధత దత్తతకే గుర్తింపు

- సీనియర్ సివిల్ జడ్జి ఎస్. హేమలత.





హిందూ పురం: నవంబర్ 18 సీమ వార్త. యువత నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి ఎస్.హేమలత పిలుపునిచ్చారు. అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. సురక్షిత్ బచపన్ అభియాన్ లో భాగంగా బుధవారం ప్రభుత్వ ఎన్.ఎస్.పి.ఆర్. మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ అంజలీదేవి అధ్యక్షతన జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడారు. విద్యార్థినులు లైంగిక వేధింపులకు గురవుతుంటే వాటిని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. సమాజంలోని ప్రతి అంశం చట్టంతో ముడిపడి ఉంటుందని, అలాంటి చట్టాలపై తప్పనిసరిగా ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. ప్రధానంగా దత్తత స్వీకరణకు తప్పనిసరిగా చట్టబద్ధత ఉండాలన్నారు. చట్టబద్ధతలేని దత్తతకు గుర్తింపు ఉండదని తెలిపారు. చిన్నతనంలోని నిరాదరణకు గురైన చిన్నారులు, అనాథలు ఉంటే అలాంటి వారిని స్త్రీ శిశు సంక్షేమ శాఖ దృష్టికి తీసుకువెళ్లి వారికి ఆశ్రయం కల్పించాలన్నారు. చట్టాలపై అవగాహన కల్పించుకోవడమే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించడంతోపాటు పూర్వ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండటం పట్ల న్యాయమూర్తి అభినందించారు. చట్టాలపై అందరికీ అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఉన్నత న్యాయస్థానం సురక్షిత్ బచపన్ అభియాన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. ఇందులో భాగంగా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి శివన్న ఆధ్వర్యంలో కళాశాల హాస్టల్ విద్యార్థులకు ఉచితంగా దోమతెరలను న్యాయమూర్తి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం కళాశాల ఆధ్వర్యంలో న్యాయమూర్తి హేమలతను అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ గోపాలకృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్, న్యాయవాదులు జగదీష్, ఆశ, అధ్యాపకులు నాగమణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సౌకర్యానికి కమిషనర్ సహకారం



హిందూపురం: నవంబర్ 18 సీమ వార్త. హిందూపురం పట్టణంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు తన సొంత ఖర్చులతో పోస్టల్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ముందుకొచ్చారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. హిందూపురం ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బాలు, ప్రదీప్ లు కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తన సొంత ఖర్చులతో జర్నలిస్టులకు పోస్టల్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించేందుకు ముందుకొచ్చారు.ఈ కార్యక్రమానికి సంబంధించి అవసరమైన సహకారం అందించేందుకు జర్నలిస్టులతో నేరుగా మాట్లాడేందుకు కమిషనర్ సంసిద్ధత వ్యక్తం చేశారు. త్వరలో ప్రెస్‌క్లబ్ కు వచ్చి ఇన్సూరెన్స్‌కు సంబంధించిన విషయాలు మాట్లాడుతామన్నారు. జర్నలిస్టుల భద్రతకు భరోసా కల్పించే దిశగా తీసుకున్న చొరవకు హిందూపురం జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఓబీసీ సర్టిఫికెట్ల జారీలో జాప్యంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందన.

ధర్మవరం, నవంబర్ 18 సీమ వార్త : ధర్మవరం పట్టణంలో ఓబీసీ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సర్టిఫికెట్ల జారీలో జరుగుతున్న జాప్యంపై రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ స్పందించారు. ఈ విషయంపై ధర్మవరం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి తో మంత్రి మాట్లాడి, ఓబీసీ సర్టిఫికెట్ల జారీలో ఉన్న సమస్యను త్వరితగతిన పరిష్కరించి, దరఖాస్తుదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. పోటీ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు ఓబీసీ సర్టిఫికెట్లు అవసరమైన నేపథ్యంలో, సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది.

శిశువు సంరక్షణ పై అవగాహన కార్యక్రమం



టి సుండుపల్లె నవంబర్ 18సీమవార్త మండల పరిధిలోని రాయవరం పి హెచ్ సి పరిధి లోని మడితాడు నందు బిడ్డ పుట్టిన 28 రోజు ల లోపు బిడ్డకు తీసుకోవలసిన జాగ్రత ల పై డాక్టర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహనా జరిగినది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ నెల 15 నుండి 21 అవగాహనా కార్యక్రమం జరిగితుంది నవ జాత శిశువు- అమూల్య సంపదనియయు ఈ శిశువు ను తల్లి తగు జాగ్రత్తలు తీసుకొని బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడాలనియు తల్లి పాలు బిడ్డ పుట్టిన గంట లోపు ఇవ్వాలనియు ఈ విదంగా 6నెలల పాటు ఇవ్వాలనియు శిశువును వెచ్చగా ఉంచాలనియు శిశువుల శరీర ఉస్నోగ్రత త్వరగా తగ్గి పోతుంది కాబట్టి కంగారు పడవలసిన అవసరం లేదనియు,తల్లి శరీరానికి అంటి పెట్టుకొని ఉంచాలనియు శిశువును తాకే ముందు చేతులు శుభ్ర పరుచుకోవాలనియు బొడ్డు తాడు ఊడి పోయేవరకు శుభ్రంగా పొడిగా ఉంచాలనియు పుట్టిన బిడ్డ నుండి 5సంవత్సరావరకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలనియు పాలు తాగక పోయిన శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది ఉన్న విపరీతమైన జ్వరం వచ్చిన శరీరం చల్ల బడిన డాక్టర్ ను సంప్రదించాలనియు,ఈ కార్యక్రమం నందు ఎంపీహెచ్ఇఒ వీర నారాయణ,సిహెచ్ఒ లక్ష్మీ ప్రసన్న ,ఎ ఎన్ ఎం శశికళ, హెల్త్ అసిస్టెంట్ గంగాధర్, ఆశాలు సుగుణ ప్రమీల పాల్గొన్నారు.

15 గ్రామాలకు సర్పంచులు 76 వార్డ్ మెంబర్లు 305. నామినేషన్ దాఖలు..

ఎంపీడీవో బాలకృష్ణ తెలిపారు.

చెన్నై కొత్తపల్లి నవంబర్ 18 (సీమ వార్త) చిన్ని కొత్తపల్లి మండల కేంద్రంలో 15 గ్రామ పంచాయతీలు ఉండగా. వీటికి నామినేషన్లు 76 మంది అభ్యర్థులు ఈరోజుకు ఉన్నారు. అదేవిధంగా వార్డు మెంబర్లు 305. వార్డ్ మెంబర్స్ ఉన్నారు. ఇంకా విత్డ్రాళ్ళు గడువు ఉండడంతో వీరిలో ఎంతమంది విత్డ్రా చేసుకుంటారు. రేపు ఎల్లుండి తెలుస్తాది అని ఎంపీడీవో బాలకృష్ణ తెలిపారు. కానీ 15 పంచాయతీలు కూడా ఏ ఒక్క పంచాయతీ . అన్ని గ్రామాలకు నామినేషన్లు . ఇరుపార్టీలో నామినేషన్ వేశారు కానీ రెండు రోజులు ఉండడంతో కొన్నిచోట్ల త్రిముక పోటీ ఉంటుందని. ప్రజలు కొనియాడుతున్నారు అయితే 19బి20 గడువు ఉండడంతో రెండు రోజుల తర్వాత. పూర్తి సమాచారం వస్తుందని ఎంపీడీవో తెలిపారు.

మాటలు కాదు..చేతుల్లో గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసి చూపిస్తా:

ఓటుతో గెలిపించండి

నల్లమాడ టిడిపి కూటమి సర్పంచ్ అభ్యర్థి దాసరి సూర్యనారాయణ రెడ్డి



నల్లమాడ:నవంబర్18 (సీమ వార్త): నల్లమాడ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారం రోజురోజుకు వేడెక్కుతోంది. నల్లమాడ మేజర్ పంచాయతీ టిడిపి కూటమి సర్పంచ్ అభ్యర్థి దాసరి సూర్యనారాయణ రెడ్డి తెలుగుదేశం నాయకులు తో కలిసి గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా అప్పయ్యగారిపల్లి, పెమనకుంటపల్లి,నల్లమాడ గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ తనుకు మద్దతు తెలపాలని ఆయన అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామ ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి సర్పంచ్ గా ఆశీర్వదిస్తే ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులు కంటే రెట్టింపు స్థాయిలో గ్రామపంచాయతీని మాటల్లో కాదు చేతుల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థి దాసరి సూర్యనారాయణ రెడ్డి హామీ ఇచ్చారు.అయితే గ్రామాల్లో ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరించే బాధ్యత తీసుకుంటానన్నారు. అంతేకాకుండా నల్లమాడ గ్రామపంచాయతీ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని,ప్రజలు తనకు ఓటు వేసి ఆఖండ మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచారంలో టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్,హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,పుట్ల రవీంద్ర,డి. గన్ రెడ్డి,రాజారెడ్డి,రమేష్ రెడ్డి,రాంప్రసాద్,రామచంద్ర, మెకానిక్ చెన్నారెడ్డి,డీలర్లు సోమురెడ్డి,రంగా రాజు, శంకర్,పి.నరసింహులు, ఎస్.కెశవరెడ్డి,ఫక్కీర్ నాయక్,తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అయ్యప్ప సన్నిధిలో... జనసేనాది నవీన్ నిశ్చల్.

....అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభం.

హిందూపురం: నవంబర్ 18 సీమ వార్త. హిందూపురం బెంగళూరు రోడ్ లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు బుధవారం నుంచి అన్నదాన కార్యక్రమం ప్రారంభమైంది. ఆలయంలో స్వామి మూలవిరాట్ అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించి విశేషాలంకరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, వెళ్లే బాలకృష్ణ పిఏ వీరయ్య, టిడిపి సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జనసేన జిల్లా నాయకులు నవీన్ నిశ్చల్, జనసేన కౌన్సిలర్లు తదితర ప్రముఖులు పూజలు చేపట్టి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అన్నదాన భవనంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సమేత అయ్యప్ప స్వామి చిత్రపటాలు కొలువు దిర్చి పూజలు భజన చేపట్టి దాతలకు సన్మానించారు. తర్వాత మాలధారులకు దాతల చేతుల మీదుగా విశేషంగా అన్నదానం చేపట్టారు.

ధర్మవరంలో ఫైలేరియా నివారణకు రక్త నమూనాల సేకరణ

శివానగర్‌లో ఇంటింటా వైద్య పరీక్షలు..

306 మందికి రక్త నమూనాల పరీక్షలు



ధర్మవరం రూరల్ నవంబర్ 18 సీమ వార్త : పట్టణంలోని శివానగర్‌లో ఫైలేరియా వ్యాధి నిర్ధారణ,నివారణలో భాగంగా ఈ నెల 17వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో వైద్య సిబ్బంది ప్రత్యేక పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,జిల్లా మలేరియా అధికారి డాక్టర్ చెన్నారెడ్డి ఆదేశాల మేరకు మలేరియా సబ్ యూనిట్ అధికారి జయరాం నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.యూపీఎస్సీ పరిధిలోని శివానగర్ ప్రాంతంలో వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు ఫైలేరియా సంబంధిత రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 306 మందికి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ప్రజల్లో ఫైలేరియా వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు వ్యాధి లక్షణాలను ముందస్తుగా గుర్తించి తగిన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రాత్రి సమయంలోనూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇంటింటికీ వెళ్లి పరీక్షలు నిర్వహించడం విశేషం.ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి జయరాం నాయక్,హెల్త్ అసిస్టెంట్లు వెంకటేశ్వర్లు,శ్రీనివాసులు,విష్ణువర్ధన్,రవికుమార్,మోహన్ కుమార్, ఏఎన్ఎం వాణితో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. వైద్య సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

విద్యుత్ స్తంభం చుట్టూ అల్లుకున్న తీగల సమస్యపై మంత్రి తక్షణ స్పందన

మంత్రి ఆదేశాలతో విద్యుత్ స్తంభం వద్ద ప్రమాదకర పరిస్థితికి పరిష్కారం




ధర్మవరం, నవంబర్ 18 సీమవార్త :- ధర్మవరం మండలంలోని ఓబుళనాయనిపల్లి ప్రధాన రహదారిలో విద్యుత్ స్తంభానికి తీగలు, పిచ్చి మొక్కలు అల్లుకుపోయి ప్రమాదకరంగా మారిన విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ తక్షణమే స్పందించారు. విద్యుత్ స్తంభం చుట్టూ తీగలు, పిచ్చి మొక్కలు విపరీతంగా అల్లుకుపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో పాటు, విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని, ఆ మార్గంలో ప్రయాణించే ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఈ విషయాన్ని గమనించిన మంత్రి తన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు హరీష్ బాబు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య తీవ్రతను వివరించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ తక్షణమే స్పందించి, విద్యుత్ స్తంభం వద్ద ఉన్న సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించారు.

శ్రీ తిరుమల పాదయాత్ర మహా యజ్ఞం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

ధర్మవరం రూరల్ నవంబర్ 18 సీమవార్త : శ్రీ తిరుమల పాదయాత్ర మహా యజ్ఞం అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీవారి దాసులైన లక్ష్మీనారాయణ గోవిందా, రామ్మోహన్ నాయుడు గోవిందా, తిరుమల పాదయాత్ర బృందం నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాదయాత్ర డిసెంబర్ 9వ తేదీ నుండి 17వ తేదీ వరకు పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయం కొత్తపేటలో ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రతిరోజు తెల్లవారుజామున నాలుగు గంటలకు పాదయాత్ర మొదలు అవుతుందని, అల్పాహారం అన్న ప్రసాదం కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. దేవాలయము కానీ కళ్యాణ మండపం నందు కానీ వసతి కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ బాధ యాత్రికులకు తిరుపతి శ్రీనివాస మంగాపురం శ్రీవారి మెట్టు వరకు కమిటీ వారు కలిసి ఉంటారని తెలిపారు. కావున పాదయాత్రకులు భక్తి భావనతో గోవింద నామ స్మరణతో ఈ యాత్రను కొనసాగించాలని తెలిపారు. అదేవిధంగా డిసెంబర్ 6వ తేదీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కొత్తపేటలో కూడా కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకొరకు కూడా భక్తాధులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

గుండె పోటుతో వి ఆర్ ఒ మృతి



టి సుండుపల్లె నవంబర్ 18సీమ వార్త మండల పరిధిలోని రెడ్డివారిపల్లి గ్రామ రెవిన్యూ అధికారిగా పనిచేస్తున్న వెంకట నరసింహులు కొద్ది రోజుల క్రితం హాస్పిటల్ చేరి గుండె పోటుతో మరణించి నట్లు తహసీల్దార్ వేణుగోపాల్ తెలియజేసాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆయన స్వగ్రామం చిట్వేల్ మండలం అనంతరాజుగారి పల్లె కి పోయి సంతాపం తెలియ జేసి దహన సంస్కారాలకు గాను రెవిన్యూ సిబ్బంది 15 వేలు రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపాడు.ఆయన మరణంతో ఆయన స్వగ్రామంలో విషాదచయాలు అలుమూకొన్నాయి.

లేపాక్షి శిల్పకళా వైభవానికి పేజావర స్వామీజీ ప్రశంసలు





విద్య వేద పాఠశాలకు ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు రూ.4 లక్షల విరాళం

లేపాక్షి నవంబర్ 18 సీమ వార్త: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చారిత్రక లేపాక్షి శ్రీ దుర్గా వీరభద్రస్వామి ఆలయ శిల్పకళా వైభవం, ఆధ్యాత్మిక విశిష్టత దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు పొందుతున్నాయి. ఈ నేపథ్యంలో అయోధ్య శ్రీరామ మందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించిన పేజావర మఠాధిపతి శ్రీశ్రీశ్రీ విశ్వప్రసన్న తీర్థ స్వామీజీ బుధవారం లేపాక్షి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి విచ్చేసిన స్వామీజీకి ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో అర్చకులు, సిబ్బంది పూర్ణకుంభం, మంగళవాయిద్యాల నడుమ సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామీజీ శ్రీ వీరభద్రస్వామి, దుర్గాదేవి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు లేపాక్షి ఆలయ చరిత్ర, విశిష్టతను స్వామీజీకి వివరించారు. ఆలయంలోని ఏడు శిరస్సులు నాగేంద్రుడు వేలాడే స్తంభం, సీతాదేవి పాదం, శిల్పకళ అద్భుతమని కొనియాడారు తదితర అద్భుత నిర్మాణాలను స్వామీజీ ఆసక్తిగా తిలకించారు. అపురూపమైన శిల్ప సంపద, ఆనాటి శిల్పుల కళానైపుణ్యం, ఆలయ నిర్మాణ శైలి పట్ల విశేష ప్రశంసలు వ్యక్తం చేశారు. లేపాక్షి ఆలయం ఆధ్యాత్మికంగా, చారిత్రకంగా ఎంతో ప్రత్యేకమైనదని కొనియాడారు. విద్యాభివృద్ధికి రూ.4 లక్షల విరాళం ఆధ్యాత్మిక సేవతో పాటు విద్యాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తూ ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు బెంగళూరులోని విద్య వేద పాఠశాలకు రూ.4 లక్షల విరాళాన్ని అందజేశారు. ఆయన సేవాభావాన్ని స్వామీజీ అభినందించి ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. అనంతరం స్వామీజీ భక్తులకు ఆశీస్సులు అందజేశారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు కూడా ప్రత్యేక ఆశీర్వాదాలు అందించారు. ఎమ్మెల్యే తరపున ఆయన వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య స్వామీజీని కలిశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, ఆలయ అర్చకులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

మొదటి రోజు నామినేషన్లకు అంతంత స్పందన

రెండు రోజులు గడువు ఉండటంతో చివరి రోజుల్లో పెరగనున్న నామినేషన్లు.....





నంబులపూలకుంట, నవంబర్ 18 (సీమవార్త): నంబులపూలకుంట మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ బుధవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైంది. మొదటి రోజు నామినేషన్ల దాఖలుకు అభ్యర్థుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన కనిపించలేదు. సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేయాలనుకుంటున్న కొంతమంది అభ్యర్థులు మాత్రమే తమ నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థుల నుంచి ఎన్నికల అధికారులు దరఖాస్తులను స్వీకరించి, వాటికి సంబంధించిన ధ్రువపత్రాలు, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎన్నికల నిబంధనల ప్రకారం అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ప్రతిష్టాత్మకంగా బందోబస్తు నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.....

తోపు పారేష్....



తనకల్లు, నవంబర్ 18 సీమ వార్త న్యూస్.. చీకటిమానపల్లి సర్పంచుగా. తోపు పారేష్ బాలసముద్రం సచివాలయంలో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులు కానీ స్ట్రీట్ లైట్లు యువతకు ఉపాధి తదితర కార్యక్రమాలు ముమ్మరంగా చేపడతారని తెలియజేయడం జరిగింది. గత 30 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాల్లో ప్రజల కోసం అనేక పోరాటాలు చేశాను. నన్ను గెలిపిస్తే గ్రామంలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుడు శ్రీనివాసులు,సురేష్ లక్ష్మీనారాయణ, కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ తల్లి మృతి పట్ల సంతాపం కుటుంబాలను పరామర్శించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి



మడకశిర నవంబర్ 18 సీమ వార్త మండల పరిధిలోని బుల్లసముద్రం ఎంపీటీసీ కృష్ణ తల్లి చౌడమ్మ బుధవారం మృతి చెందారు విషయము తెలుసుకున్న వెంటనే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి బుల్లసముద్రం లో మృతి చెందిన ఎంపీటీసీ కృష్ణ తల్లి చౌడమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయని దానిలోని భాగంగానే ఎంపీటీసీ కృష్ణ తల్లి చౌడమ్మ తమ ఓటు హక్కును వినియోగించుకొని కుమారుడు కృష్ణ విజయానికి ఎంతో కృషి చేశారని, అయితే గురువారం ప్రమాణస్వీకారంతోపాటు కొత్త ఎంపీపీని ఎందుకొన సందర్భంగా ఆమె హఠాన్మరణం చెందడం బాధాకరమని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. చౌడమ్మ కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వము ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జైపాల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

పేద అంద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసిన విద్యార్థికి ప్రశంసా పత్రం అందజేత



మడకశిర నవంబర్ 18 సీమ వార్త పేద అంధ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసిన విద్యార్థికి పట్టణంలోని శ్రీ సిద్ధార్థ విద్యానికేతన్ లో బుధవారం ఆర్థిక సహాయం అందజేసిన విద్యార్థి డిఎం హయాన్స్ కు ప్రశంసా పత్రం అందజేశారు. వివరాలకు వెళితే స్నేహ స్కూల్ అంద విద్యార్థుల పాఠశాల సీతారామ నగర్ రైల్వే గేట్ సత్యనారాయణపురం విజయవాడలో నడుస్తున్న స్నేహ అందుల పాఠశాల విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయాలని కోరగా పట్టణంలోని శ్రీ సిద్ధార్థ విద్యానికేతన్ పాఠశాలలో యూకేజీ అభ్యసిస్తున్న డిఎం హయాన్స్ తన వంతుగా ఆర్థిక సహాయం అందజేయడంతో ప్రశంసా పత్రంతో పాటు మెడల్ అందజేయడం జరిగింది. చిన్నతనంలోనే ఇలాంటి అలవాటును నేర్చుకోవడం వల్ల విద్యార్థి తల్లిదండ్రులను పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తున్నారు. పట్టణంలోని ఆదిరెడ్డి పాలెం లో నివసిస్తున్న జి భవ్య మంజునాథ్ కుమారుడు డి ఎం ఫయాన్స్ తనవంతుగా ఆర్థిక సహాయం అందజేయడంతో ప్రశంసా పత్రం తో పాటు మెడల్ కూడా అందించడం జరిగింది.

23న నూతన మున్సిపల్ పాలకవర్గం కొలువుదీరేందుకు ఏర్పాట్లు



ప్రొద్దుటూరు, నవంబర్ 18, (సీమవార్త): ప్రొద్దుటూరు నూతన మున్సిపల్ పాలకవర్గ ప్రమాణ స్వీకారంతో పాటు అదే రోజు నిర్వహించనున్న వైస్ చైర్మన్ ఎన్నికకు అధికారులు ఆహ్వానాలు అందజేశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, చైర్మన్ డిజిగ్నేటెడ్ నంద్యాల రాఘవరెడ్డిని మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి ఫారం-2 అందించారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి ఆహ్వానం అందించేందుకు ప్రత్యేక దూత కూరకు విజయ్ బాబును పులివెందులకు పంపగా, ఎంపీ ఎన్నికల కార్యక్రమాల్లో బిజీగా ఉండటంతో ఆయన పేషీ సిబ్బంది ప్రశాంత్ రెడ్డికి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యులు పట్టణ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే, ఎంపీల సహకారంతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు నూతన పాలకవర్గం కృషి చేస్తుందని తెలిపారు. కౌన్సిలర్లకు మున్సిపల్ చట్టాలు, ప్రభుత్వ విధానాలపై అవగాహన కల్పించి పాలనలో సమర్థవంతంగా భాగస్వాములను చేస్తామని పేర్కొన్నారు.

మానవసేవే - మాధవ సేవ 35వ వార్డు కౌన్సిలర్ డోలా రాజారెడ్డి.

మూల ధారణ భక్తులకు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం.



ధర్మవరం నవంబర్ 18 సీమ వార్త; ధర్మవరం పట్టణంలోని ప్రముఖ బిజెపి నాయకుడు, 35వ వార్డు కౌన్సిలర్ డోలా రాజారెడ్డి మరోసారి తన మానవతను చాటుకున్నారు. అతను బిజెపి కార్యకర్తగా ఉంటూ కొన్ని సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాలను నడుపుతూ ప్రజల వద్ద మంచి గుర్తింపును పొందారు. ఇందులో భాగంగానే మానవ సేవే - మాధవ సేవగా భావించి, దైవ సేవ ఎంతో గొప్పదని తలుస్తూ, కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వివిధ మాల ధారణ భక్తులకు భక్తుల సేవ చేసేందుకు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని వారు చేపట్టారు. వచ్చిన ప్రతి స్వామికి ఆప్యాయంగా పలకరించి భోజనము అందిస్తూ సేవాభావంతో ఈ కార్యక్రమాన్ని చేయడం నిజంగా అభినందించెదగ్గ విషయమని పలువును తెలుపుతున్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అన్నం పెట్టడం మహోన్నతమైన సేవ అని తెలుపుతున్నారు. కార్తీక మాసంలో అన్నదానం ద్వారా భగవంతుని ఆశీస్సులు అందరికీ కలగాలని వారు తెలిపారు. అన్నదానం మహాదానమని, సేవే మన ధర్మము అని మరోసారి డోలా రాజారెడ్డి స్పష్టం చేశారు. గత మూడు సంవత్సరాలుగా కార్తీకమాసంలో ప్రతిరోజు దాదాపు 500 మందికి స్వాములకు భోజన కార్యక్రమం (బిక్ష) నిర్వహించుట నాకెంతో సంతోషంగా ఉందని డోలా రాజారెడ్డి దంపతులు తెలిపారు.

కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మను మర్యాదపూర్వకంగా కలిసిన జెడ్పీటీసీ వన్నూరుస్వామి



డి.హీరేహాల్ నవంబర్ 18 (సీమవార్త): విజయవాడ పట్టణంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మను అనంతపురం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు, డి.హీరేహాల్ మండల జెడ్పీటీసీ సభ్యుడు ఎం. వన్నూరుస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో పరస్పరం ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. అనంతపురం జిల్లా రాజకీయ పరిస్థితులు, డి.హీరేహాల్ మండల అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. కేంద్ర మంత్రిని కలవడం సంతోషంగా ఉందని ఎం. వన్నూరుస్వామి పేర్కొన్నారు.

రైలు ఢీకొని గొర్రెల కాపరి మృతి



సోమందేపల్లి నవంబర్ 18 సీమ వార్త సోమందేపల్లి మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లికి చెందిన కురుబ ఆదెప్ప (77) బుధవారం రైలు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మేకలను మేపేందుకు వెళ్లిన ఆదెప్ప రైల్వే ట్రాక్ ప్రక్కన నడుస్తూ రైలు రాకను గమనించకపోవడంతో అదే సమయంలో వేగంగా వచ్చిన రైలు ఢీకొనగా అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని శరీరం పూర్తిగా చిధ్రమైపోయింది. ఆదెప్ప మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. మృతునికి భార్య నలుగురు మగ పిల్లలు ఉన్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విలువలతో కూడిన రాజకీయాల కోసం విద్యావంతులు నడుం కట్టాలి.

:-నేషన్ డెవలప్మెంట్ ఫ్రంట్ కి మద్దతు ఇవ్వండి.

:-ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్స్, నిరుద్యోగ యువతకు,

డాక్టర్ పోతుల నాగరాజు పిలుపు.

అనంతపురం నవంబర్ 18 సీమవార్త. విద్యావంతుల గొంతుగా, ఉద్యోగ,ఉపాధ్యాయ ఆత్మగౌరవం కోసం,నిరుద్యోగ యువతకు ఉద్యోగం ఒక హక్కు, ఉద్యోగం తో పాటు ఉపాధి అవకాశాలు కల్పన అలాగే వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధి (రాయలసీమ, ఉత్తరాంధ్ర)అమరావతి అభివృద్ధి లో అందరికి భాగస్వామ్యం ఉండాలని,రిజర్వేషన్లను సక్రమంగా అమలు, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షణ గంజాయి, మద్యం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండాలని పోతుల నాగరాజు అన్నారు.మెడికల్ కాలేజ్ లను ప్రభుత్వమే నడపాలి,ప్ర ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక స్థాయి నుంచి ఇంగ్లీష్ మీడియా అమలు రాష్ట్రములో మూత పడ్డ ప్రతి ప్రభుత్వ పాఠశాలను తిరిగి ప్రారంభం చేయాలి, ప్రతి గ్రామం లోను ప్రభుత్వ బడి ఉండాలి ప్రతి గ్రామంలో ఆరోగ్య కేంద్రం, ప్రతి మండలం లో 100 పడకల ఆసుపత్రి, ప్రతి నియోజకవర్గం కేంద్రం లో 250 పడకల ఆసుపత్రి, జిల్లా కేంద్రంలో 2000 పడకల సూపర్ స్పెషలిటీ సేవల కేంద్రం ఉండాలి ఖాళీగా ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగాన్ని భర్తీ చేయాలి, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానం రద్దు చేయాలి, ఇప్పుడు ఉన్న వారిని రెగ్యులర్ ఉద్యోగులగా పరిగణలోకి తీసుకొవాలి ప్రతి పౌరుడు మెరుగైన ఆరోగ్యం కోసం వాతావరణం పరిరక్షణ, మొక్కలు పెంపకం సమాజం లో మెజారిటీ ప్రజలకు అన్ని రంగాలలో వారి జనాభా నిష్పత్తి ప్రకారం వాటా ఇవ్వాలి. ఉదాహరణకు మైనారిటీ, కాపు) రాజకీయాలలో నైతిక విలువల కోసం, నిజాయితీ పాలన కోసం, అవినీతి నిర్మూలన కోసం, అభివృద్ధి కోసం చదువు కున్న యువత, విద్యార్థులు, విద్యావంతులు, ఉద్యోగ,ఉపాధ్యాయ వర్గం, పెన్షనర్స్, వృత్తి నిపుణులు ముందుకు రావాలి. ఆంధ్రప్రదేశ్ లో జరిగే గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎన్నికల లో పోటీ చేయడమే ప్రధాన అజెండా గా పని చేస్తుంది.ఈ వేదిక మెరుగైన సమాజం కోసం పని చేసే (విద్యావంతులను)ప్రతి భారతీయునికి ఆహ్వానం పలుకు తుంది. త్వరలో అమరావతి కేంద్రంగా



రాష్ట్రములో క్రియాశీలకంగా పని చేసే ప్రజా సంఘాల, ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల,విద్యార్థి, యువజన, నిరుద్యోగ, కుల సంఘాల,పెన్షనర్స్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ నాయకులు, సీపీఎస్, ఎన్జీఓ రెవిన్యూ, ఉద్యోగ నాయకులతో కలిసి పూర్తి స్థాయి కార్యాచరణ తో రాష్ట్రములో జరిగే ప్రతి గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్ఎల్సీ ఎన్నికలలో పోటీ చేయడానికి ఎన్డీఎఫ్ పని చేస్తుంది అని డాక్టర్ పోతుల నాగరాజు వ్యవస్థాపకులు నేషన్ డెవలప్మెంట్ ఫ్రంట్ తెలిపారు.

డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళనకు చర్యలు..

మడూరు కాలువ పనులపై చైర్మన్ పర్యవేక్షణ



ప్రొద్దుటూరు, నవంబర్ 18, (సీమవార్త): పట్టణంలో మురుగునీటి సమస్యలకు చెక్ పెట్టేందుకు మున్సిపల్ యంత్రాంగం చేపట్టిన పారిశుద్ధ్య చర్యల్లో భాగంగా మడూరు కాలువలో జరుగుతున్న పూడికతీత పనులను మున్సిపల్ చైర్మన్ నంద్యాల రాఘవరెడ్డి పరిశీలించారు. కాలువలో పేరుకుపోయిన పూడికను తొలగించి మురుగునీరు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రవహించేలా పనులు చేపట్టాలని సూచించారు. డ్రైనేజీ సమస్యల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా కాలువల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు. పూడికతీత పనులను వేగవంతంగా పూర్తి చేసి పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా మున్సిపాలిటీ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అంతర్ కళాశాలల క్రీడా పోటీలు

విజేతలకు ట్రోఫీలు అందజేసిన కరస్పాండెంట్

కే.సీ హరి కుమార్, స్పోర్ట్స్ సెక్రటరీ ఎంవి.శ్రీనివాసన్

గుంతకల్ నవంబర్ 18 సీమా వార్త గుంతకల్ లోని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల (అటానమస్) లో రెండు రోజులుగా జరుగుతున్న శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాల మహిళా క్రీడా పోటీలు ఘనంగా బుధవారం సాయంత్రం ముగిశాయి . ముగింపు వేడుకలకు కళాశాల కరస్పాండెంట్ కేసీ హరికుమార్, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ సెక్రటరీ ఎం.వి శ్రీనివాసన్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కేసీ హరి కుమార్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఆటలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించడం అభినందనీయం అన్నారు. కళాశాల స్థాయి నుంచి జాతీయస్థాయికి ఎదిగి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. కబడ్డీ, ఖోఖోలలో ఆతిథ్య కళాశాల జయభేరి మోగించడం సంతోషదాయకమన్నారు. స్పోర్ట్స్ సెక్రటరీ శ్రీనివాసన్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు నచ్చిన క్రీడల్లో పాల్గొని సత్తా చాటాలన్నారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలబడతాయని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సురేష్ బాబు,ఫిజికల్ డైరెక్టర్ మహమ్మద్ భాషా, అధ్యాపకులు టీ. వెంకటరమణ,బసెట్టి క్రిష్టయ్య, ఖాజావలి, కృష్ణానంద ,వివిధ కళాశాలల పీడీలు శ్రీరామ్, నరసింహాచారి, జయలక్ష్మి లు పాల్గొన్నారు.క్రీడాంశాల్లో విజేతలు వీరే.ఖోఖో లో గుంతకల్ ఎస్. ఎస్.జి.ఎస్.ఎయిడెడ్ డిగ్రీ కళాశాల విజేతగా నిలవగా, రన్నర్ గా గవర్నమెంట్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల, అనంతపురం నిలిచాయి. కబడ్డీలో గుంతకల్ ఎస్. ఎస్.జి.ఎస్.డిగ్రీ కళాశాల విజేతగా , ఎస్. కే.యూ అనంతపురం,రన్నర్ గా నిలిచింది.బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో కే.ఎస్.ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అనంతపురం, విజేతగా నిలవగా ధర్మవరం కె హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రన్నర్ గా నిలిచింది.బ్యాడ్మింటన్ పోటీలలో అనంతపురం ఎస్.



ఎస్. బి. ఎన్ డిగ్రీ కళాశాల విజేతగా నిలవగా, రన్నర్ గా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కళ్యాణదుర్గం నిలిచింది.టేబుల్ టెన్నిస్ లో కదిరి, ఎస్.టి.ఎస్.ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విజేతగా నిలవగా, ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల, అనంతపురం, రన్నర్ గా నిలిచింది.వాలీబాల్ పోటీలలో ఎస్. ఎల్.ఎన్.డిగ్రీ కళాశాల, అనంతపురం,విజేతగా నిలవగా, ఎస్. కే. యూ అనంతపురం రన్నర్ గా నిలిచింది.

పుస్తక పఠనంతో పాటు ప్రతిభకు పదును పెట్టేలా పోటీలులి



రాజుపాలెం, నవంబర్ 18, (సీమవార్త): జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రాజుపాలెం శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ఈ పోటీల్లో వివిధ తరగతులకు చెందిన సుమారు 100 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. 5 నుంచి 7వ తరగతి వరకు ఒక విభాగంగా, 8 నుంచి 10వ తరగతి వరకు మరో విభాగంగా పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, భాషా పరిజ్ఞానం, కళాత్మక నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయుడు జి. ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు ఏ. జయకుమార్, ఉపాధ్యాయుడు శ్రీకాంత్, గ్రంథాలయ అధికారి ఎస్. ప్రతాపుడు పాల్గొన్నారు.

లేపాక్షిలో విద్యార్థులకు ఉచిత దోమతెరల పంపిణీ

విద్యార్థుల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత --

వైద్యాధికారి డాక్టర్ వెంకట చిరంజీవి

లేపాక్షి, నవంబర్ 18 (సీమ వార్త): విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా లేపాక్షి మండలంలోని వివిధ గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు ఉచితంగా దోమతెరలను పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేపాక్షి ఆధ్వర్యంలో అంబేద్కర్ గురుకులం, ఎంజేపీ పాఠశాల, నవోదయ విద్యాలయం, కేజీబీవీ పాఠశాల, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. వసతి గృహాల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు రాత్రివేళ దోమల బారిన పడకుండా, ఆరోగ్యంగా ఉండటంతో పాటు ప్రశాంతమైన నిద్ర పొందాలనే ఉద్దేశంతో దోమతెరలను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వెంకట చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యమే సమాజ భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు. దోమతెరలను ప్రతిరోజూ తప్పనిసరిగా వినియోగించడం ద్వారా దోమల వల్ల వచ్చే వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై ఏకాగ్రత పెరిగి విద్యారంగంలో మంచి ఫలితాలు సాధించగలరని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఆరోగ్య రక్షణ సదుపాయాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. అనంతరం మలేరియా సబ్‌యూనిట్ అధికారి శివన్న, ఎంపీహెచ్ఈఓ సుబ్రమణ్యం, సీహెచ్ఓ సీతాలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల



ఆరోగ్య సంరక్షణలో దోమతెరల వినియోగం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ వాటిని క్రమం తప్పకుండా ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హెల్త్ అసిస్టెంట్లు ప్రసాద్, గోవిందరాజులు, శేషాచలం, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో బాలికల భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలి



ప్రొద్దుటూరు, నవంబర్ 18, (సీమవార్త): ఊటుకూరు వెంకటసుబ్బయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల పట్ల జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి పి. సుబ్బరాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి పీటర్ మాట్లాడుతూ, ఈ వ్యవహారంలో విద్యాశాఖ అధికారుల స్పందనపై పలు సందేహాలు ఉన్నాయని, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు. విద్యార్థినులకు న్యాయం చేయడంతో పాటు పాఠశాలల్లో బాలికల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డిప్యూటీ డీఈఓ, ప్రధానోపాధ్యాయుల పాత్రపైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి తౌసిఫ్, కోశాధికారి నాని, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి జహీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆపద్బాంధవుడు.. సేవా తత్పరుడు.. కొండ్ల రమేష్!

?గేమే నాయక్ తండా సర్పంచ్ అభ్యర్థిగా రమేష్

విజయం మనందరి బాధ్యత!....

?తనకల్లు: నవంబర్ 18 సీమ వార్త న్యూస్... ?పదవి వస్తేనే సేవ చేయాలనే నిబంధన లేదు, సేవా గుణం ఉంటే ఏ హోదాలో ఉన్నా ప్రజల గుండెల్లో నిలిచిపోవచ్చు అనడానికి నిలువెత్తు నిదర్శనం కొండ్ల రమేష్. తనకల్లు మండలంలోని కొక్కంటి క్రాస్ కేంద్రంగా వందేమాతరం టీమ్ ఆధ్వర్యంలో ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు మండల ప్రజల కళ్ల ముందే సాగుతున్నాయి. ఎలాంటి స్వార్థం లేకుండా, అర్ధరాత్రి వేళైనా ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న రమేష్ నిజమైన 'ఆపద్బాంధవుడు'. ?ప్రజలే ప్రాణంగా.. రమేష్ చేపట్టిన సేవా కార్యక్రమాలు: ?ఉచిత అంబులెన్స్ సేవలు: చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడ రోడ్డు ప్రమాదాలు జరిగినా, ప్రాణాపాయం సంభవించినా వందేమాతరం టీమ్ ఉచిత అంబులెన్స్ ద్వారా ఎంతో మంది క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రులకు చేర్చి ప్రాణాలు కాపాడిన ప్రాణదాత ఆయన. ?పశువుల సంరక్షణ: మూగజీవాల పట్ల ఆయనకున్న ప్రేమకు నిదర్శనంగా మండలంలో ప్రత్యేకంగా 'కౌ లిఫ్టర్' (జశీష్ణాఅట్వతీ) ఏర్పాటు చేసి పశువులకు రక్షణగా నిలిచారు. ?ఉచిత ఫ్రీజర్ బాక్స్: నిరుపేద కుటుంబాలకు ఎవరికైనా తీరని కష్టం వస్తే, మృతదేహాలను భద్రపరచడానికి ఉచిత ఫ్రీజర్ సౌకర్యం కల్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. ?విద్యా రంగానికి పెద్దపీట: సొంత నిధులతో పలు పాఠశాలలకు అవసరమైన ఫర్నిచర్ సమకూర్చడంతో పాటు, చదువుకునే నిరుపేద విద్యార్థులకు లాప్‌టాప్‌లు అందజేసి వారి భవిష్యత్తుకు బాటలు వేశారు. ?డిజిటల్ సౌకర్యం: గేమే నాయక్ తండా పంచాయతీ సచివాలయంలో ఇంటర్నెట్ లేక ఉద్యోగులు, ప్రజలు పడుతున్న ఇబ్బందిని గుర్తించి, తన సొంత ఖర్చుతో వైఫై (ఔఅ-ఖీఅ) నెట్ సౌకర్యం కల్పించి సేవలను సులభతరం చేశారు. ?ఆధ్యాత్మిక, సామాజిక సేవ: మండలంలోని అనేక దేవస్థానాల నిర్మాణాలకు ఆర్థిక సాయం అందిస్తూ దైవభక్తిని చాటుకున్నారు. ?ఆపదలో ఉన్నవారికి భరోసా: అనాథ పిల్లలు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారు, అనారోగ్యంతో బాధపడుతూ తనను ఆశ్రయించిన ప్రతి ఒక్కరికీ కులమతాలకు అతీతంగా అండగా నిలబడి సమస్యలను పరిష్కరించారు. ?ప్రజాసేవకు అంకితమైన నాయకుడు: ?ఇప్పటివరకు కేవలం ఒక సాధారణ వ్యక్తిగానే వందలాది కుటుంబాలకు అండగా నిలిచిన రమేష్, తనకల్లు మండల ప్రజలకు మరింత విస్తృతస్థాయిలో సేవ చేయాలన్న తపనతో ముందుకు వస్తున్నారు. కదిరి శాసనసభ్యులు కందికుంట



వెంకటప్రసాద్ ఆశీస్సులతో, వారి ఆదేశాల మేరకు గేమే నాయక్ తండా పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఆయన బరిలో నిలుస్తున్నారు. ?ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, రూపాయి ఆశించకుండా నిస్వార్థంగా సేవ చేస్తున్న కొండ్ల రమేష్ లాంటి నాయకుడు రాజకీయాల్లోకి వస్తేనే పంచాయతీ సర్వతోముఖాభివృద్ధి చెందుతుంది. గేమే నాయక్ తండా ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ ఆయన గొప్ప మనసును, సేవలను గుర్తించి, భారీ మెజారిటీతో సర్పంచ్ గా గెలిపించాలని కోరుకుంటున్నారు. రమేష్ గెలుపు కేవలం ఒక వ్యక్తిది కాదు, నిజమైన ప్రజాసేవకు దక్కే నిజమైన గౌరవం!

గ్రంథాలయ వారోత్సవాల్లో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీల



డి.హీరేహాల్, నవంబర్ 18 (సీమవార్త): 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా డి.హీరేహాల్ శాఖ గ్రంథాలయంలో భాగంగా మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థులకు బుధవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారిణి హెచ్. ఉషారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షాజిదా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహాలక్ష్మి, రోజా, వీణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి ఉషారాణి మాట్లాడుతూ చిన్నతనం నుంచే విద్యార్థుల్లో పోటీతత్వం, సృజనాత్మకత, నైపుణ్యాలు, ఆలోచనా శక్తిని పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు. చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల చివరి రోజున బహుమతులు అందజేయనున్నట్లు ఆమె తెలిపారు.

పేట ప్రాంతంలో మకాసి వెంకటేశులు ఎన్నికల ప్రచారం

...పేట ప్రాంతంలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుస్తున్న

టీడీపీ సర్పంచ్ అభ్యర్థి మకాసి వెంకటేశులు, పార్టీ నాయకులు.



డి.హీరేహాల్, నవంబర్ 18 (సీమవార్త): డి.హీరేహాల్ మండల కేంద్రంలోని పేట ప్రాంతంలో టీడీపీ సర్పంచ్ అభ్యర్థి మకాసి వెంకటేశులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పేట ప్రాంతంలోని వీధుల్లో పర్యటిస్తూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా తనకు మద్దతు తెలిపి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలో చాలా కాలంగా నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తాగునీరు, వీధి దీపాలు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని వివరించారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రచారంలో స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ ప్రచారంలో ఆర్యవైశ్య సంఘం చైర్మన్ నాగళ్లి రాజు సతీమణి నాగళ్లి పుష్పావతి, మాజీ సర్పంచ్ కురుబ తిప్పేస్వామి,వార్డు సభ్యులు షెట్రు విజయకుమార్, కురుబ దేవేంద్ర, జనసేన అభ్యర్థి మల్లి, కనికిరి వన్నూరుస్వామి, మకాసి బసవరాజు, జయరాం, మకాసి నల్లయ్య, వడ్డే మారెన్న తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

డి.హీరేహాల్ గ్రామంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం



డి.హీరేహాల్, నవంబర్ 18 (సీమవార్త): డి.హీరేహాల్ గ్రామంలో వైఎస్సార్‌సీపీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సింగాడి మంజునాథ్, 1వ వార్డు సభ్యుడు డి బల్లారప్ప, 2వ వార్డు సభ్యురాలు గౌరమ్మ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి గ్రామంలోని వివిధ వీధుల్లో పర్యటిస్తూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా తమకు మద్దతు తెలిపి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచార సమయంలో గ్రామ ప్రజలతో మాట్లాడి స్థానికంగా నెలకొన్న సమస్యలు, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అభ్యర్థులు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈ ప్రచారంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు సింగాడి నాగరాజు, కురుబ లోకేష్, రాజప్ప, శివారెడ్డి, తిమ్మారెడ్డి, సత్యనారాయణ, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల తొలి రోజు 20 నామినేషన్లు.....



గాండ్లపెంట నవంబర్ 18 సీమ వార్త.... మండలంలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభమైనట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటిరోజు 9మంది సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, 11 వార్డు సభ్యుల స్థానాలను సంబంధించి నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కోసం మండలంలో నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నా మని పేర్కొన్నారు. నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బందికి తగిన సూచనలు చేసినట్లు తెలిపారు. ఫోటో.... తొలి రోజు సర్పంచ్ పదవికి నామినేషన్ వేస్తున్న జి పెద్ద తాండా అభ్యర్థి..

పాటిల్ శైలజ ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు



డి.హీరేహాల్, నవంబర్ 18 (సీమవార్త): డి.హీరేహాల్ మండల ఎంపీపీగా పాటిల్ శైలజ గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా టీడీపీ మండల నాయకులు, యూనిట్ ఇన్‌చార్జిలు, బీఎల్ఏలు, గ్రామ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉదయం 10 గంటలకే డి.హీరేహాల్ మండల కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

అమరాపురం సర్పంచ్ ఆశావహుల్లో బిజెపి నాయకుడు పీఎం చంద్రశేఖర్ సతీమణి!



అమరాపురం నవంబర్ 18సీమవార్త మండల కేంద్రమైన అమరాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేయడానికి ఆశావహుల జాబితాలో సీనియర్ బిజెపినాయకులు పిఎం చంద్రశేఖర్ సతీమణి వై. శకుంతల ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.అమరాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ స్థానాన్ని ఎన్నికల్లో పోటీ చేయడానికి కూటమి తరఫున బిజెపి నాయకులకు కేటాయించాలని పేర్కొన్నారు. కూటమి పార్టీ మద్దతుతో అమరాపురం గ్రామపంచాయతీ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఒక్కసారి అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా కూటమి అధిష్టానానికి ఆయన విన్నవించారు. అమరాపురం సర్పంచ్ స్థానం ప్రస్తుతం జనరల్ మహిళ కేటగిరికి కేటాయించడం ద్వారా తనకు అవకాశం కల్పించాలని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లను కూడా కోరుచున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో అమరాపురం పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సర్పంచ్ బరిలో నిలపాలని స్థానిక కూటమి నాయకులు కార్యకర్తల సహకారం ద్వారా కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ అధిష్టానం ఆశీస్సులు నియోజకవర్గ ముఖ్య నేతల మద్దతుతో తమకు అవకాశందక్కుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అవకాశం కల్పిస్తే స్థానిక టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు సహకారంతోపాటు పంచాయతీ ప్రజల అండతో భారీ మెజారిటీతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ప్రశాంతంగా నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ముగింపు.

ఎంపీడీవో ఏలూరు వెంకటేష్.



ధర్మవరం నవంబర్ 18 సీమ వార్త : ధర్మవరం మండల వ్యాప్తంగా గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సర్పంచులు , వార్డు సభ్యుల యొక్క నామినేషన్ల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా మొత్తం 20 గ్రామ్ పంచాయతీల సర్పంచ్ స్థానాలకు 138 మంది అభ్యర్థులు సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు రావడం జరిగిందని ఎంపీడీవో వెంకటేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, 196 వార్డు సభ్యులకు గాను 360 మంది అభ్యర్థులు వార్డు సభ్యులుగా నామినేషన్ దాఖలు చేయడమైనది అని తెలిపారు. మండల వ్యాప్తంగా నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రశాంతంగా సజావుగా జరిగిందని తెలిపారు. మండల వ్యాప్తంగా చేపట్టిన నామినేషన్ల పరిశీలన కార్యక్రమంలో, సర్పంచ్ నామినేషన్ కార్యక్రమంలో ఒక నామినేషన్ (సీసీ కొత్తకోట గ్రామపంచాయతీ-1) గ్రామ వార్డు సభ్యులకు సంబంధించి రావులచెరువు 3 వార్డు సభ్యులు, తుమ్మల గ్రామపంచాయతీ ఒక వార్డు సభ్యులు, చిగిచెర్ల ఒక వార్డు నామినేషన్లు, మల్కాపురం గ్రామపంచాయతీ ఒక వార్డు సభ్యులు సంబంధిత రిటర్నింగ్ అధికారులు తిరస్కరణకు గురి అయినట్లు ఎంపీడీవో వెంకటేశు తెలిపారు. మిగతా నామినేషన్ సంబంధించి మండల వ్యాప్తంగా అన్ని నామినేషన్లు ఆమోదం పొందినట్లు ఆయన తెలియజేశారు. నవంబర్ నెల 21వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణకు అవకాశం ఉన్నట్లు ఆయన తెలియజేశారు.

నవంబర్ 22వ తేదీన ఉచిత కంటి చికిత్స శిబిరం.

లయన్స్ క్లబ్ అధ్యక్షులు గవ్వల రాధాకృష్ణ

ధర్మవరం నవంబర్ 18 సీమవార్త : పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నవంబర్ 22వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు లైన్స్ క్లబ్ వారిచే ఉచిత కంటి చికిత్స శిబిరమును నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు గవ్వల రాధాకృష్ణ (ఒంటి కొండ), కార్యదర్శి కొత్త శ్రీరాములు, కోశాధికారి ముక్తాపురం విజయ్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరమునకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ పరిసే సుధాకర్, కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు పిట్టా వెంకటస్వామి హాజరవుతున్నట్లు వారు తెలిపారు. శిబిర దాతగా కీర్తిశేషులు దాసరి రామదాసు జ్ఞాపకార్థం వారి కుమారుడు దాసరి వెంకటేశు, అల్పాహార దాతగా కీర్తిశేషులు కోటి శ్రీనివాసులు భార్య కీర్తిశేషులు నాగమణి జ్ఞాపకార్థం వారి కుమారుడు వంశీకృష్ణ వ్యవహరిస్తున్నారని తెలిపారు. కావున గ్రామీణ, పట్టణంలో నీ పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కంటిని మరింత ఆరోగ్యంగా ఉంచుకునేందుకు కృషి చేయగలరని తెలిపారు. ఇప్పటికే వేల సంఖ్యలో క్యాంపులు నిర్వహించి, వేల సంఖ్యలో ఆపరేషన్లతో పాటు ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు.

ఎల్.సి.కె పురంలో సొంత నిధులతో డ్రైనేజీ పనులను చేపిస్తున్న ఎర్రగుంట్ల షేక్షా



ధర్మవరం రూరల్ నవంబర్ 18 సీమవార్త : ధర్మవరం పట్టణంలోని ఎల్.సి.కె.పురం, 31వ వార్డు పరిధిలో లయన్స్ క్లబ్ పక్కన దెబ్బతిన్న డ్రైనేజీ కాలువ కారణంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ సహకారంతో ఎర్రగుంట్ల షేక్షా తమ సొంత నిధులతో డ్రైనేజీ కాలువ మరమ్మతు పనులు చేపట్టారు.సుమారు రూ.లక్ష వ్యయంతో దెబ్బతిన్న డ్రైనేజీ కాలువకు మరమ్మతు పనులు ప్రారంభించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా కాలువను పునరుద్ధరించే చర్యలు చేపట్టారు.ఎల్ సి కె పురంలో జరుగుతున్న మరమ్మతు పనులను బుధవారం ఉదయం ధర్మవరం ఎన్డీఏ పార్టీ కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు ఎర్రగుంట షేక్ షాతో కలిసి పరిశీలించి, పనుల పురోగతిని పర్యవేక్షించారు. పనులు నాణ్యతతో, సక్రమంగా పూర్తిచేయాలని కార్మికులకు సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో స్థానిక నాయకులు తమ వంతు బాధ్యతగా ముందుకొచ్చి సొంత నిధులతో పనులు పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో హరీష్ బాబు తో పాటు ఎర్రగుంట్ల షేక్షా,బిజెపి 31 వ వార్డు ఇన్చార్జ్ మాలిక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి ఎంపీపీ పదవి బహుజనులకే కేటాయించాలి.

లేదా వైస్ ఎంపీపీ పదవి అయినా బహుజనులకు ఇవ్వాలి..

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి.

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్ డిమాండ్.

రెండు పదవులూ అగ్రకులాలకే కేటాయిస్తే ఎన్నికల్లో గుణపాఠం చెబుతాం.



ధర్మవరం నవంబర్ 18 సీను వార్త : ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలంలో ఈ నెల 19న జరగనున్న ఎంపీపీ ఎన్నిక సందర్భంగా ఎంపీపీ లేదా వైస్ ఎంపీపీ పదవుల్లో కనీసం ఒక పదవినైనా బహుజనులకు కేటాయించాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జి సాకే వినయ్ కుమార్ డిమాండ్ చేశారు.బుధవారం బత్తలపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏళ్ల తరబడి రాజకీయ అధికారానికి దూరంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు కేవలం రిజర్వేషన్లు అమల్లో ఉన్నప్పుడు మాత్రమే పదవులు కేటాయించడం సరైన విధానం కాదన్నారు. రిజర్వేషన్లు లేని సందర్భాల్లో కూడా సామాజిక న్యాయం పాటిస్తూ బహుజనులకు రాజకీయ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న ప్రభుత్వంపై ఉందన్నారు.కూటమి ప్రభుత్వం బత్తలపల్లి మండలంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ రెండు పదవులను అగ్రకులాలకే కేటాయించాలని ప్రయత్నిస్తే బహుజన సమాజం మౌనంగా ఉండబోదని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా తమ ఓటు శక్తిని చూపించి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.అనంతరం బీఎస్పీ నాయకులు మాల్యవంతం రాంప్రసాద్ మాట్లాడుతూ.. బత్తలపల్లి మండలంలో బీసీ జనాభా అధికంగా ఉన్నందున ఎంపీపీ పదవిని బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఎంపీపీ పదవిని బీసీలకు కేటాయించి వారి రాజకీయ భాగస్వామ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సామాజిక న్యాయం మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలని ప్రభుత్వానికి సూచించారు.ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు రామాంజనేయులు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిత్రలేఖన పోటీలు.

గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి.



ధర్మవరం నవంబర్ 18 వార్త: ధర్మవరం పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో యాభై తొమ్మిదవ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 5వ రోజు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చిత్రలేఖన, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చింతా పులుసు పెద్దన్న పాల్గొన్నారు. అనంతరం గ్రంథాలయం యొక్క ఆవశ్యకతను గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. ఈ పోటీలో దాదాపు అధిక సంఖ్యలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది రాము, చెన్నకేశవులు, రమణా నాయక్, శివమ్మ, గంగాధర్, ముకుంద, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

శుభ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మడకశిర



నవంబర్ 18 సీమ వార్త నియోజకవర్గ పరిధిలోని కర్ణాటక రాష్ట్రం జీడి పాలెం లో బుధవారం జరిగిన ఓ శుభ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా జీడీ పాళ్యంలో నిర్వహించిన గృహప్రవేశ వేడుకకు హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ మారుతి ప్రసాద్, సీనియర్ టిడిపి నాయకుడు రేవన్న, డీలర్ మంజునాథ్, టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపీపీగా పి. సోమనాథ్ గౌడ్ ప్రమాణ స్వీకారం..

భారీగా తరలిరావాలని టీడీపీ శ్రేణులకు పిలుపు



బొమ్మనహాల్, నవంబర్ 18 (సీమ వార్త): బొమ్మనహాల్ మండల పరిషత్ అధ్యక్షుడిగా (ఎంపీపీ) పి. సోమనాథ్ గౌడ్ రేపు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పి. సోమనాథ్ గౌడ్ ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించే కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరై ఆశీర్వదించాలని కోరారు.మండల పరిషత్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్న పి. సోమనాథ్ గౌడ్‌కు ప్రతి ఒక్కరూ తమ మద్దతు, సహకారం అందించాలని, ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు అందరూ భాగస్వాములు కావాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా అన్ని గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచులు, టీడీపీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమయానికి మండల పరిషత్ కార్యాలయానికి చేరుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.


సర్పంచ్ గా ఒక్క అవకాశం కల్పించండి- ఏకగ్రీవంగా ఎన్నుకుంటే అభివృద్ధికి తొలి విడతగా రూ 30 లక్షలు స్వచ్ఛందంగా విరాళం

చందకచర్ల ధనుంజయ స్వామి

మడకశిర, నవంబర్ 18, సీమ వార్త మండల పరిధిలోని చందకచర్ల గ్రామ పంచాయతీ ప్రజల కోరిక మేరకు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన పార్టీ అధ్యక్షులు నాకు సర్పంచుగా ఒక్కసారి అవకాశం కల్పిస్తు ఏకగ్రీవంగా ఎన్నుకుంటే పంచాయతీ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా తొలి విడతగా రూ 30 లక్షలు విరాళం అందిస్తానని చందకచర్ల సర్పంచ్ అభ్యర్థి భూమానంద ఆశ్రమ పీఠాదిపతులు డాక్టర్ చందకచర్ల ధనుంజయస్వామి స్పష్టం చేసారు. మండలం పరిధిలోని చందకచర్ల పంచాయతీ,దిగువఅచ్చం పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధనుంజయ స్వామి మాట్లాడుతూ నేను జన్మించిన చందకచర్ల గ్రామ పంచాయతీ ప్రజల కోరిక మేరకు డిసెంబర్ 2న జరగనున్న సర్పంచు ఎన్నికల్లో చందకచర్ల సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకుని బుధవారం పంచాయతీ ప్రజలతో కలసి ఎన్నికల ప్రచారంనకు శ్రీకారం చుట్టినట్లు స్వామీజీ తెలిపారు. తాను జన్మించిన స్వగ్రామం పంచాయతీ గ్రామాల ప్రజలకు అన్నివిధాలా సేవా చేయాలన్న సంకల్పంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయాలను కుంటున్న నేపథ్యంలో మడకశిర మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పార్టీ అధ్యక్షులు మంచి మనసుతో,ఆలోచనతో, రాజకీయ పార్టీలకు అతీతంగా చందకచర్ల పంచాయతీ సర్పంచుగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు తమ వంతు బాధ్యతగా సహకరించాల్సిందిగా ఈ స్వామిజీ విజ్ఞప్తి చేసారు.



మడకశిర పట్టణ సమీపంలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీ సమీపంలో భూమానంద ఆశ్రమం స్థాపించి ఆశ్రమంలో నిత్యాన్నదానం,పేదలకు వస్త్రదానం, ఉచిత వాస్తు సలహాలు అందిస్తూ సమాజ సేవలో భాగంగా ప్రజాసేవకు అంకితమైన విషయం తెల్సిందేనన్నారు. ఇదిలా ఉండగా చందకచర్ల పంచాయతీ అభివృద్ధికి ముందుకు రావాలని చేయూతనందించాలని పంచాయతీ అన్నివర్గాల ప్రజలు తమ ఆశ్రమంనకు విచ్చేసి కోరడం జరిగిందన్నారు. ప్రజల కోరికను నేను కాదనలేక సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రజలకు భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. కావున అన్ని రాజకీయ పార్టీలకు చెందిన పార్టీ అధ్యక్షులు, నాయకులు ఏకాభిప్రాయంతో నన్ను సర్పంచుగా ఎన్నుకునేందుకు పాటుపడాల్సిందిగా స్వామిజీ కోరారు. తాను సర్పంచుగా ఎన్నికైన మరుక్షణమే పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధికి తన వంతు బాధ్యతగా శక్తి వంచన లేకుండా, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరి సహకారంతో చందకచర్ల గ్రామ పంచాయతిని మండలంలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా



తీర్చిదిద్దుతానని ప్రముఖ వాస్తు పండిత్ డాక్టర్ ధనుంజయ స్వామి స్పష్టం చేసారు.ఎన్నికల ప్రచారంను ప్రారంభించిన ధనునుంజయ స్వామికి ప్రజలు, మహిళలు ముఖ్యంగా యువకులు గ్రామస్తులు ఘన స్వాగతం పలుకుతూ ఎంతో ఆప్యాయతగా ఆదరించడం విశేషం. ఈ కార్యక్రమంలో స్వామీజీ అభిమానులు, శ్రేయోభిలాషులు, శిష్యులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు వల్ల ఉపయోగం ఎక్కువ

స్టేట్ కోఆర్డినేటర్ రవీంద్రనాథ్.



ధర్మవరం రూరల్ నవంబర్ 18 సీమవార్త : ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల వలన విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ ఉంటుందని స్టేట్ కోఆర్డినేటర్ రవీంద్రనాథ్, జిల్లా కోఆర్డినేటర్ ప్రభుత్వ పరీక్షల బోర్డు డైరెక్టర్ లాజర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని సాయి నగర్లో గల సూర్య ఉన్నత పాఠశాలను సందర్శించి, అక్కడి విద్యార్థులకు ఓపెన్ స్కూల్స్ అడ్మిషన్ పై అవగాహన కల్పించి, తదుపరి కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బడి మానేసిన విద్యార్థులకు ఓపన్ స్కూల్ అడ్మిషన్లు జీవితములో ఒక మంచి స్థాయికి చదువుతో పాటు తీసుకెళ్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, పదవ తరగతి, ఇంటర్ ఫెయిల్ అయిన వారు చదువులో మధ్యలో ఆపేసిన వారికి ఇది ఒక చక్కటి అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓపన్ స్కూల్ కోఆర్డినేటర్ నరేంద్రబాబు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు, అడ్మిషన్లకు సెల్ నెంబర్ 9154763160కు సంప్రదించాలని తెలిపారు.స్టేట్ కోఆర్డినేటర్ రవీంద్రనాథ్ జిల్లా కోఆర్డినేటర్, గవర్నమెంట్ ఎగ్జామినేషన్ బోర్డు డైరెక్టర్ లాజర్ సాయినగర్ లో గల సూర్య స్కూల్ ని సందర్శించి ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ పై అవగాహన కల్పించి కరపత్రాలను విడుదల చేశారు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టెన్త్, ఇంటర్ ఫెయిల్ అయిన వారు చదువు మధ్యలో ఆపేసిన వారు మళ్ళీ ఓపెన్ స్కూల్ లో చేరి చదువు కొనసాగిస్తారని తెలియజేసారు అడ్మిషన్స్ కై సూర్య స్కూల్ 9154763160ని సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమం లో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ వై. నరేంద్ర బాబు పాల్గొన్నారు

పల్లె పాలనలో ప్రజాస్వామ్య ప్రస్థానం

-పరోక్ష ఎన్నికల నుంచి ప్రత్యక్ష ఎన్నికల వరకు

-మారిన పంచాయతీరాజ్ ముఖచిత్రం

పులివెందుల నవంబర్ 18 (సీమ వార్త): ఓ పల్లెకు నాయకుడిని ఎన్నుకునే అధికారం ఒకప్పుడు వార్డు సభ్యుల చేతుల్లో ఉండేది. కాలక్రమేణా ఆ అధికారం నేరుగా గ్రామ ప్రజల చేతుల్లోకి వచ్చింది. ఒకప్పుడు వార్డు సభ్యుల బలాబలాలే సర్పంచ్ పీఠాన్ని నిర్ణయిస్తే.. ఇప్పుడు ప్రజల ఆదరణే సర్పంచ్ విజయానికి గీటురాయిగా మారింది. ఇదీ గ్రామ స్వరాజ్య ప్రస్థానంలో చోటుచేసుకున్న కీలక పరిణామం. భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు గ్రామాలే పునాదులు. గ్రామాల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజల భాగస్వామ్యంతో పాలన సాగించాలనే లక్ష్యంతో పంచాయతీరాజ్ వ్యవస్థకు రూపకల్పన చేశారు. 1959 అక్టోబర్ 2న రాజస్థాన్‌లోని నాగౌర్‌లో దేశంలో తొలిసారిగా పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రారంభమైంది. అదే ఏడాది నవంబర్ 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ ఈ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. వార్డు సభ్యులే నిర్ణేతలు.. ప్రారంభ దశలో గ్రామ పంచాయతీ ఎన్నికల విధానం భిన్నంగా ఉండేది. గ్రామ ప్రజలు తమ వార్డు సభ్యులను ఎన్నుకునేవారు. ఎన్నికైన వార్డు సభ్యులే తమలో ఒకరిని సర్పంచ్‌గా ఎన్నుకునేవారు. దీంతో సర్పంచ్ పదవి దక్కాలంటే గ్రామ ప్రజలతోపాటు వార్డు సభ్యుల మద్దతు కీలకంగా ఉండేది. వార్డు సభ్యుల సంఖ్యాబలం, రాజకీయ సమీకరణాలు సర్పంచ్ ఎన్నికలో ప్రధాన పాత్ర పోషించేవి. కొన్నిసార్లు గ్రామ ప్రజల ఆదరణ ఉన్నప్పటికీ వార్డు సభ్యుల మద్దతు లేకపోతే సర్పంచ్ పీఠం దక్కని పరిస్థితులు ఉండేవి. ప్రజల చేతుల్లోకి సర్పంచ్ ఎన్నిక.. కాలానుగుణంగా ఎన్నికల విధానంలో మార్పులు చోటుచేసుకున్నాయి. 1976లో చట్ట సవరణల ద్వారా సర్పంచ్‌ను ప్రజలే నేరుగా ఎన్నుకునే విధానానికి మార్గం ఏర్పడింది. దీంతో వార్డు సభ్యుల ద్వారా జరిగే పరోక్ష ఎన్నికల స్థానంలో ప్రజల ప్రత్యక్ష తీర్పుకు ప్రాధాన్యత పెరిగింది. గ్రామంలోని ఓటర్లు తమ ఓటు హక్కుతో సర్పంచ్ అభ్యర్థిని నేరుగా ఎన్నుకునే అవకాశం పొందారు. వార్డు సభ్యులకు ఒక ఓటు, సర్పంచ్ అభ్యర్థికి మరో ఓటు వేసే విధానం అమల్లోకి వచ్చింది. రాజ్యాంగబద్ధమైన గుర్తింపు: 1992లో పార్లమెంట్ ఆమోదించిన 73వ రాజ్యాంగ సవరణ 1993 ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చింది. దీంతో పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగబద్ధమైన గుర్తింపు లభించింది. ఐదేళ్ల పదవీకాలం, రిజర్వేషన్లు, క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహించడం వంటి అంశాలకు రాజ్యాంగ రక్షణ ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌లో 1994లో కొత్త పంచాయతీరాజ్ చట్టం అమల్లోకి వచ్చింది. పెరిగిన పదవి ప్రాధాన్యత..ప్రత్యక్ష ఎన్నికల విధానంతో సర్పంచ్ పదవికి మరింత ప్రాధాన్యత పెరిగింది. గ్రామంలో రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, మురుగునీటి కాలువలు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో సర్పంచ్ పాత్ర కీలకంగా



మారింది. గ్రామ ప్రజల ఆకాంక్షలు, సమస్యలు, అభివృద్ధి అవసరాలకు ప్రతినిధిగా సర్పంచ్ నిలుస్తున్నారు. దీంతో గ్రామస్థాయి రాజకీయాల్లోనూ ఈ పదవికి ప్రత్యేక స్థానం ఏర్పడింది. మారింది ఎన్నికల పద్ధతే.. మారాల్సింది పాలనా తీరు పరోక్ష ఎన్నికల నుంచి ప్రత్యక్ష ఎన్నికల వరకు పంచాయతీరాజ్ వ్యవస్థ ఎన్నో మార్పులను చూసింది. ఎన్నికల విధానం మారింది.. ప్రజల చేతుల్లో అధికారం పెరిగింది.. సర్పంచ్ పదవికి ప్రాధాన్యత పెరిగింది. అయితే ఎన్నికల్లో గెలవడమే ప్రజాస్వామ్యం కాదు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం, గ్రామ అభివృద్ధికి కృషి చేయడం, రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకొని ముందుకు సాగడమే నిజమైన గ్రామ స్వరాజ్యం. ప్రజలు ఇచ్చిన తీర్పును బాధ్యతగా భావించి పనిచేసినప్పుడే పంచాయతీరాజ్ వ్యవస్థ అసలైన లక్ష్యం నెరవేరుతుంది.

పంచాయతీ పోరు - ఏకగ్రీవాల జోరు

- ఆదిపత్యం కోసం అధికార పార్టీ ఆరాటం..

-పట్టు నిలుపుకునేందుకు కూటమి వ్యూహం



పులివెందుల నవంబర్ 18 (సీమ వార్త): పల్లె పీఠాలపై పట్టు సాధించేందుకు రాజకీయ పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. పంచాయతీ ఎన్నికల వేళ పులివెందుల నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. గ్రామ పంచాయతీల్లో పోటీని తగ్గించి వీలైనన్ని స్థానాలను ఏకగ్రీవం చేసుకునే దిశగా కూటమి నేతలు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దీంతో పంచాయతీ పోరు ఏకగ్రీవాల బాట పడుతుందా? అన్న ఆసక్తి నెలకొంది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కూటమి నాయకుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. పులివెందుల నియోజకవర్గ పరిధిలో మొత్తం 65 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, ఒక స్థానంలో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించగా, మిగిలిన 64 స్థానాలను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా ఏడు జడ్పీటీసీ స్థానాలకు గాను ఐదు స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు, రెండు స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ ఫలితాలు నియోజకవర్గంలో కూటమి రాజకీయ బలాన్ని చాటిచెప్పాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికలపై కూటమి నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీల్లోనూ తమ మద్దతుదారులను బరిలో నిలిపి విజయాలు సాధించాలనే లక్ష్యంతో పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. సాధ్యమైన చోట్ల ప్రత్యర్థుల నుంచి పోటీ లేకుండా ఏకగ్రీవ ఎన్నికలు జరిగేలా ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం సాగుతోంది. గత ప్రభుత్వ హయాంలోనూ పంచాయతీ ఎన్నికల సమయంలో ఏకగ్రీవాలకు ప్రాధాన్యతనిస్తూ రాజకీయ ప్రయత్నాలు సాగాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా అదే తరహా వ్యూహాన్ని అనుసరిస్తోందా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. అయితే ఏకగ్రీవాల వెనుక గ్రామాల అభివృద్ధి కోసం ఏకాభిప్రాయమా? లేక రాజకీయ ఆధిపత్యాన్ని చాటుకునే ప్రయత్నమా? అనేది వేచి చూడాల్సిందే. మొత్తంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలతో ఊపుమీదున్న కూటమి నాయకులు పంచాయతీ ఎన్నికల్లోనూ ఆధిపత్యాన్ని కొనసాగించాలని భావిస్తున్నారు. మరోవైపు వైసీపీ మద్దతుదారులు ఎలాంటి వ్యూహాన్ని అనుసరిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. పల్లె పీఠాలపై ఎవరి జెండా ఎగురుతుంది? ఎన్ని పంచాయతీలు ఏకగ్రీవమవుతాయి? ఎన్ని గ్రామాల్లో ప్రత్యక్ష పోరు తప్పదు? అన్నది రానున్న రోజుల్లో తేలనుంది.

పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండండి.. ఆరోగ్యాన్ని కాపాడుకోండి

యువత మేల్కొంటేనే పొగాకు రహిత సమాజం సాధ్యం



బొమ్మనహాల్, నవంబర్ 18 (సీమ వార్త): బొమ్మనహాల్ మండలంలోని శ్రీధరఘట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కులగనహళ్లి గ్రామంతో పాటు ఉద్దేహాల్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో ప్రజలకు పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనర్థాలపై ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. “ఓ యువత మేలుకో.. క్షయ, నిమోనియా, క్యాన్సర్ వంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండు” అనే నినాదంతో ప్రజలకు పొగాకు వాడకం వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు.ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతూ పాన్, గుట్కా, తంబాకు, బీడీ, సిగరెట్, నశ్యం, ఖైనీ వంటి పొగాకు ఉత్పత్తులను వినియోగించడం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, క్షయ, నిమోనియా, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాతం వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. నేటి యువత చిన్న వయసులోనే గుండెపోటు, పక్షవాతం, క్యాన్సర్ వంటి అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పొగాకు అలవాట్ల కారణంగా యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.అలాగే పొగాకు వినియోగం వల్ల రక్తనాళాలు గట్టిపడటం, చిగుళ్ల వాపు, అంధత్వం, ఆయాసం, బృహద్ధమని సంబంధిత సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని వివరించారు. పొగాకు ఉత్పత్తులకు పూర్తిగా దూరంగా ఉండాలని, ప్రతిరోజూ కొంత సమయం నడక, శారీరక వ్యాయామం అలవాటు చేసుకోవాలని, పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు.పొగాకు రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా యువత ముందుకు రావాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతూ “ఆరోగ్యమే మహాభాగ్యం” అనే నినాదాన్ని నిజం చేయాలని ఆరోగ్య సిబ్బంది పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ఆరోగ్య కార్యకర్తలు వెంకటరమణ, గోవర్ధన్, ఉద్దేహాల్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎంఎల్‌హెచ్‌పీ నాగమణి, ఆశా కార్యకర్తలు గిరిజ, ఈరమ్మ, లక్ష్మి, హరిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు పొగాకు వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరించి, వాటికి దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు.

వైద్య సేవలకు రాష్ట్రస్థాయి లో కీర్తి అవార్డు.

డాక్టర్ నరసింహులుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అవార్డు.

ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ వార్షిక ఎక్సలెన్స్ అవార్డు--2026కు ఎంపిక.


ప్రెసిడెంట్ అప్రిసియేషన్ అవార్డుతో అరుదైన గౌరవం.

నవంబర్ 21న అమలాపురంలో ప్రదానం.



ధర్మవరం నవంబర్ 18 సీమ వార్త : వైద్య వృత్తి అంటే కేవలం చికిత్స అందించడమే కాదు.. మానవతా విలువలతో ప్రజలకు సేవలందిస్తూ సమాజ ఆరోగ్య పరిరక్షణలో భాగస్వాములు కావడం. అటువంటి సేవా దృక్పథం, వృత్తిపరమైన నిబద్ధత, వైద్యరంగం పట్ల అంకితభావానికి తగిన గుర్తింపు లభించింది. డాక్టర్ ఎస్. నరసింహులు ప్రతిష్ఠాత్మక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక ఎక్సలెన్స్ అవార్డు--2026కు ఎంపికయ్యారు. ఇందులో భాగంగా ఆయనకు అత్యంత గౌరవప్రదమైన ‘ప్రెసిడెంట్ అప్రిసియేషన్ అవార్డు’ అందించనున్నారు. వైద్యరంగానికి, సమాజానికి అందిస్తున్న సేవలు, వృత్తిపరమైన ప్రతిభ, నాయకత్వ లక్షణాలను గుర్తిస్తూ ఈ పురస్కారానికి ఎంపిక చేయడం విశేషం. రాష్ట్రస్థాయిలో లభించిన ఈ గుర్తింపు ఆయన వైద్య సేవా ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలవడమే కాకుండా, వైద్య వర్గాల్లోనూ ఆనందాన్ని నింపింది. సేవకు గౌరవం.. అంకితభావానికి గుర్తింపు. వైద్యరంగంలో ప్రతిభతో పాటు సేవా తత్పరత, బాధ్యతాయుతమైన విధి నిర్వహణ, వృత్తిపట్ల నిబద్ధత ఎంతో ముఖ్యమైనవి. ఈ విలువలకు ప్రాధాన్యతనిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వైద్యులను రాష్ట్రస్థాయి పురస్కారాలతో గౌరవిస్తోంది. ఈ క్రమంలో డాక్టర్ ఎస్. నరసింహులు ప్రెసిడెంట్ అప్రిసియేషన్ అవార్డుకు ఎంపిక కావడం విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. ఒక వైద్యుడి కృషికి లభించే గుర్తింపు ఆయన వ్యక్తిగత విజయానికే పరిమితం కాకుండా, వైద్య వృత్తిలో సేవాభావంతో ముందుకు సాగుతున్న ఇతరులకు కూడా ప్రోత్సాహాన్నిస్తుంది. ఈ పురస్కారం ద్వారా వైద్యరంగంలో ఆయన అందిస్తున్న సహకారానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించినట్లయింది. నవంబర్ 21న ఐఎంఏ ఏపీకాన్--2026లో పురస్కార ప్రదానం ఈ అవార్డు ప్రదాన కార్యక్రమం నవంబర్ 21వ తేదీ శనివారం ఆంధ్రప్రదేశ్‌లోని అమలాపురం కిమ్స్‌లో నిర్వహించనున్న ఐఎంఏ ఏపీకాన్--2026లో జరగనుంది. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. నరసింహులుకు పురస్కారాన్ని అందజేసి సత్కరించనున్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్. బాలరాజు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎం.ఎస్.సి. బోస్, రాష్ట్ర వార్షిక ఎక్సలెన్స్ అవార్డుల కమిటీ చైర్మన్ డాక్టర్ సి. శ్రీనివాస రాజు అభినందనలు తెలియజేశారు. ఈ గుర్తింపు ఆయన సేవలకు తగిన గౌరవమని పేర్కొంటూ, భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

బంధువులు లేని మృతుడికి మానవత్వమే బంధువై నిలిచిందిలి



ప్రొద్దుటూరు, నవంబర్ 18, (సీమవార్త): రైలు ప్రమాదంలో మృతిచెందిన గుర్తుతెలియని వ్యక్తికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు మానవతా దృక్పథంతో అంతిమ వీడ్కోలు పలికారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉన్న మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు బంధువులు ఎవరూ ముందుకు రాకపోవడంతో పోలీసు సిబ్బంది ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్‌ను సంప్రదించారు. స్పందించిన ఫౌండేషన్ సభ్యులు హిందూ సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించి మృతుడికి గౌరవప్రదమైన వీడ్కోలు పలికారు. ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, అహ్మద్ హుస్సేన్, సతీష్, రసూల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ బంధువులు, ఆప్తులు ఎవరూ లేని వారికి కూడా గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు నిర్వహించాలనే లక్ష్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడంతో పాటు, నిరాదరణకు గురైన వారికి ఆత్మీయతను పంచడమే ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

నేడు ఎంపీపీ గా దండు మమత ఈశ్వరప్రసాద్ ప్రమాణ స్వీకారం...!

:- వైస్ ఎంపీపీ గా లక్ష్మి రవీంద్రారెడ్డే...?

:-నేడు ఎంపీపీ తో సహా 7మంది టీడీపీ ఎంపీటీసీ లు ప్రమాణ స్వీకారం.

:-ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు.











పెనుకొండ నవంబర్ 18 సీమవార్త. పెనుకొండ మండల పరిషత్ నూతన ఎంపీపీగా దండు మమత ఈశ్వర్ ప్రసాద్ నేడు (గురువారం)ఎంపీడీవో కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇందుకు సంబంధించిన అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. నూతన ఎంపీపీ తో పాటు ఎన్నికైన ఏడు మంది ఎంపీటీసీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించేందుకు రంగం సిద్ధమైంది. మండలంలో ఎనిమిది ఎంపీటీసీ స్థానాలకు గాను ఎనిమిదింటిని టిడిపి కైవసం చేసుకుంది.ఒక్కటంటే ఒక్కటి కూడా వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ స్థానాలను గెలుచుకోలేకపోయింది. దీంతో నూతన పాలకవర్గంలో ప్రతిపక్షమే లేకుండా పోయింది. నేడు ఎంపికైన ఎంపీటీసీల చేత నూతన పాలకవర్గం కొలువుదీరనుంది.మొదటగా కో-ప్షన్ సభ్యుల ఎంపిక ప్రక్రీయ,ఇది పూర్తి అయిన తరువాత మండల పరిషత్ అధ్యక్షులు,ఉపాధ్యక్షుల ఎంపిక ఉంటుంది.ఇందుకు నామినేషన్ల స్వీకరణ ఉదయం 10గంటలకు ఉంటుందని సంబంధిత అధికారులు తెలిపారు. అనంతరం నామినేషన్ల పరిశీలన 10 నుండి 12 గంటల వరకు తదుపరి జాబితా 12 గంటలలోపు పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లను ప్రీసైండింగ్ అధికారి ప్రకటిస్తారు. పోటీలో ఉన్న అభ్యర్థుల నామినేషన్లు ఉపసంహరించుకోవడానికి ఒక గంట లోపు సమయం ఉంటుంది.అనంతరం ప్రమాణ స్వీకారం మరియు కోఆప్షన్ సభ్యుల ప్రమాణ స్వీకరం కోసం ప్రత్యేక సమావేశం ఎర్పాటు చేస్తారు.అనంతరం ఎన్నికల ప్రీసైండింగ్ అధికారి ఎన్నికైన మండల పరిషత్ అధ్యక్షులు , ఉపాధ్యక్షులు , కోఆప్షన్ సభ్యుల చేత మూడు గంటలకు ప్రమాణ స్వీకారం చేయిస్తారు.అయితే ఉపాధ్యక్షులుగా లక్ష్మి రవీంద్రారెడ్డి కేనా మరెవరికైనా ఇవ్వబోతున్నారా అనేది స్పష్టత రాలేదు. దండు మమత ఈశ్వర ప్రసాద్ నూతన ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించ నుండడంతో మండల పరిషత్ కొత్త పాలనకు స్వీకారం చుట్టబోతుంది. అయితే అందరి దృష్టి ఉపాధ్యక్షుడి పీఠంపై నే ఆశలు నెలకొంది.ఈ పదవి ఎవరిని వరుస్తుందనేది అధికార టిడిపిలో అదృష్టం ఎవరికి దక్కుతొందొనని ఆసక్తికరంగా మారింది.అయితే మంత్రి సవిత మీదే ఆధారపడి ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

మాజీ ఎంపీటీసీ మృతి పట్ల తీవ్ర సంతాపం



మడకశిర నవంబర్ 18 సీమ వార్త మండల పరిధిలోని గోవిందాపురం మాజీ ఎంపీటీసీ తమన్న బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హుటాహుటిన గోవిందాపురం గ్రామానికి వెళ్లి మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకుడు బ్రిక్స్ జయరాం, నాగరాజు టిడిపి నాయకులు ఉన్నారు.

ఐఎంఏ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వార్షిక ప్రతిభా పురస్కారానికి ఎంపికైన డాక్టర్ సంకారపు నరసింహులు.

ధర్మవరం నవంబర్ 18సీమ వార్త : ఐఎంఏ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వార్షిక ప్రతిభా పురస్కారమునకు-2026 పట్టణంలోని రిటైర్డ్ కంటి వైద్యాధికారి, ధర్మవరం ఐఎంఏ శాఖకు చెందిన రాష్ట్ర కార్యవర్గ నిర్వాహక సభ్యులు డాక్టర్ సంకారపు నరసింహులుకు రాష్ట్ర ప్రతిభా పురస్కారం ను ప్రకటించడం జరిగింది. ఈ పురస్కారము నవంబర్ నెల 21వ తేదీ అమలాపురంలో జరుగు రాష్ట్ర ఐఎంఏ సమ్మేళనంలో ప్రశంసా పత్రం ప్రధానం చేస్తారు. ఈ గుర్తింపు డాక్టర్ నరసింహులు యొక్క విజయవంతమైన అంకితభావము, నిబద్ధత, వృత్తిపరమైన ప్రతిభ, సమాజానికి విలువైన వైద్య సేవలు, పలు సామజిక సేవలు వాటికి నిదర్శనమే ఈ పురస్కారం. డాక్టర్ నరసింహులు సాధించిన విజయాలు సేవ భావాన్ని నాయకత్వ లక్షణాలను ఐఎంఏ యొక్క ఆదర్శాలను ప్రతిబింబించడం జరిగింది. ఈ గుర్తింపు డాక్టర్ నరసింహులు తోపాటు సహచర ఐఎంఏ సభ్యులందరికీ గర్వకారణం. నరసింహులు సేవలను అభినందిస్తూ కార్యక్రమాలను కొనసాగిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పలువురు ఐఎంఏ సభ్యులు తెలిపారు.



జేవివి ఆధ్వర్యంలో ఎన్. ఎం. ఎం.ఎస్ పుస్తకాల ఆవిష్కరణ.



పెనుకొండ నవంబర్ 18 సీమవార్త. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష కోసం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కేంద్రం రూపొందించిన ప్రత్యేక స్టడీ మెటీరియల్ పుస్తకాలను బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మండల విద్యాశాఖ అధికారులు రాఘవయ్య, సుధాకర్ చేతుల మీదుగా జన విజ్ఞాన వేదిక కన్వీనర్ నబి యుటిఎఫ్ నాయకులు సుధాకర్, నారాయణస్వామి ఆధ్వర్యంలో పుస్తకాలను ఆవిష్కరించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ పోటీ పరీక్షలో సులభంగా విజయం సాధించేలా ఈ పుస్తకాలను నిపుణులతో రూపొందించినట్లు నిర్వాహకులు నబి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రాఘవయ్య, సుధాకర్ యుటిఎఫ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ మాజీ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి మండల నాయకులు ఉపేంద్ర మరియు సూర్యనారాయణ రెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కాశీ విశ్వనాథ, రాజ వర్ధన్ రెడ్డి, ఇస్మాయిల్,ప్రసాద్ ధనుష్ , విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు.



పెనుకొండ నవంబర్ 18 సీమ వార్త పట్టణంలోని బోయపేట ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించారు. 59వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టినట్లు ప్రధాన ఉపాధ్యాయులు నబి ఓ ప్రకటనలు తెలియజేశారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు 20వ తేదీన బహుమతులు అందజేయమన్నట్లు ఇన్చార్జి గ్రంథాలయ అధికారి అఫ్ఘన్ అహ్మద్ తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారద,రాధామణి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ ఎస్. జయరాం రెడ్డి మృతిపై మెట్టు గోవిందరెడ్డి, మెట్టు విశ్వనాథరెడ్డి సంతాపం



బొమ్మనహల్, నవంబర్ 18 (సీమ వార్త): బొమ్మనహల్ మండలం కురవల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ ఎస్. జయరాం రెడ్డి (52) బుధవారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతివార్త తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మెట్టు గోవిందరెడ్డి, మెట్టు విశ్వనాథరెడ్డి వెంటనే కురవల్లి గ్రామానికి చేరుకుని జయరాం రెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ జయరాం రెడ్డి మంచి మనసున్న వ్యక్తి అని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు అందించిన నాయకుడని గుర్తుచేసుకున్నారు. 52 ఏళ్ల వయసులో ఆయన ఆకస్మికంగా మృతి చెందడం తీవ్ర బాధాకరమని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్ జయరాం రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే శక్తి, మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ జయరాం రెడ్డి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీ, అనుబంధ విభాగాల అధ్యక్షులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని జయరాం రెడ్డికి నివాళులర్పించారు.

నూతన జడ్పిటిసి దంపతులకు ఘనంగా సన్మానం



మడకశిర నవంబర్ 18 సీమ వార్త మడకశిర జడ్పిటిసిగా ఎంపికైన గుండుమల చంద్రప్ప దంపతులను బుధవారం ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని గుండుమల గ్రామంలో జడ్పిటిసి గుండుమల చంద్రప్ప దంపతులను మండలంలోని అంగనవాడి కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. గతంలో సర్పంచిగా పనిచేసిన సమయంలో గుండుమల పరిధిలోనే కాక మండల వ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలను చేపట్టి ప్రజల మనలను పొందడం జరిగిందని, దానిలోని భాగంగానే ఈసారి జెడ్పిటిసిగా పోటీ చేయడంతో మండలంలోని అత్యధిక మెజార్టీతో గెలుపొంది ప్రజలకు దగ్గరయ్యారని దానితో మండలంలోని అంగనవాడి కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఆప్యాయతతో సన్మానించడం జరిగిందన్నారు. ముఖ్యంగా గుండుమల చంద్రప్ప సర్పంచిగా చేసిన సమయంలో చేసిన కార్యక్రమాలే నేటి జడ్పిటిసి గా మెజార్టీతో గెలవడానికి అవకాశం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ గుండుమల చంద్రప్ప దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర నవంబర్ 18 సీమ వార్త నియోజకవర్గం రోళ్ల మండలం బీసీ సెల్ అధ్యక్షులు, దాసప్పనపాళ్యం గ్రామానికి చెందిన నాగరాజు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యకర్తలు, నాయకుల కష్టసుఖాల్లో అండగా నిలుస్తూ వారి యోగక్షేమాలను తెలుసుకుంటూ ముందుకు సాగిన గుండుమల తిప్పేస్వామి నీ మండల ప్రజలు హర్షిస్తున్నారు. ఈ సందర్భంగా క్లస్టర్ కో కన్వీనర్ మారుతి ప్రసాద్, రేవన్న, డీలర్ మంజునాథ్ తదితరులు ఉన్నారు.

సర్వ సభ సమావేశం విజయవంతం చేయండి



మడకశిర నవంబర్ 18 సీమ వార్త ఏపీ పీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ మడకశిర డిపో సర్వసభ సమావేశం 21వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని పావుగడ రోడ్ శివాలయంలో డిపో సర్వసభ సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు సి నబి రసూల్ , కే.బి. నాగార్జున రెడ్డి , రీజినల్ అధ్యక్షులు జి. వై.పి.రావు , రీజినల్ కార్యదర్శి కే శ్రీనివాసులు , రీజనల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు ఎన్ నారాయణస్వామి , రీజినల్ ప్రచార కార్యదర్శి బుల్ల ఆదినారాయణ , నాయకులు వస్తున్నారు. కావున మడకశిర డిపోలోని ప్రతి ఒక్క సభ్యుడు , పాటు డిపో నాయకులు మరియు రీజినల్ కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని డిపో అధ్యక్షులు జి.ఎం.డి.రఫీక్, డిపో కార్యదర్శి పి. రంగనాథ్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో సి.సి.ఎస్ ఎన్నికల గురించి, యూనియన్ ఆర్గనైజేషన్ గురించి చర్చించడం జరుగుతుందన్నారు.

దేవరట్టి గ్రామ పంచాయతీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా తిమ్మన్న ఏకగ్రీవ ఎంపిక మడకశిర



నవంబర్ 18 సీమ వార్త నియోజకవర్గం పరిధిలోని గుడిబండ మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల సమస్య నిర్ణయంతో వైసిపి సర్పంచ్ అభ్యర్థిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. గుడిబండ మండలం దేవరట్టి గ్రామ పంచాయతీ పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తిమ్మన్న ని పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్వీల్ ఈరలక్కప్ప , గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సమావేశమై గ్రామ రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తు కార్యాచరణ, గ్రామ అభివృద్ధి వంటి అంశాలపై చర్చించిన అనంతరం తిమ్మన్న ని అభ్యర్థిగా ఎంపిక చేయాలని నిర్ణయించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఉన్న ఐకమత్యం, పరస్పర సహకారం ఈ ఎంపిక ద్వారా స్పష్టమైందని స్థానికంగా చర్చించుకున్నారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తిమ్మన్న ని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది.ఈ సందర్భంగా తిమ్మన్న తనపై నమ్మకం ఉంచి అభ్యర్థిగా ఎంపిక చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామ అభివృద్ధి, ప్రజలకు అందుబాటులో ఉండటం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. గ్రామంలో పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. దేవరట్టి గ్రామ పంచాయతీ పరిధిలో తిమ్మన్న ఎంపికతో పార్టీ శ్రేణుల్లో చర్చ మొదలైంది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిఐ రామారావు ఆధ్వర్యంలో వృద్ధ మహిళ హత్య కేసులో ముద్దాయి అరెస్టు



గుంతకల్ నవంబర్ 18 సీమా వార్త అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ ఐపిఎస్,గుంతకల్ డి.ఎస్.పి బి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, గుంతకల్ టౌన్ వాల్మీకి సర్కిల్ ధోనిముక్కల రోడ్డులో నివాసముంటున్న ఆకుతోట సుంకలమ్మ అను వృద్ధ మహిళను, తన చిన్న కుమారుడైన ఆకుతోట ఆదెప్ప, వయసు 55 సంవత్సరాలు, తన అన్న లారీ ప్రమాదంలో చనిపోవడం వల్ల, వచ్చే ఇన్సూరెన్స్ బీమా డబ్బులు విషయమై, ప్రతిరోజు తన తల్లి అయిన సుంకలమ్మతో, గొడవపడి కొట్టేవాడని, ఈనెల 16వ తేదీ రాత్రి 9:30 గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో,తన తల్లి సుంకులమ్మను త్రాడుతో గొంతుకు బిగించి ఆమెను చంపి అక్కడ నుంచి పారిపోయాడని, సుంకులమ్మ పెద్ద కూతురు అయిన చెన్నమ్మ, రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి ముద్దాయి కోసం గాలింపు చేపట్టారు,18వ తేదీ బుధవారం అయిన ఈరోజు ఉదయం 10 గంటలకు సీఐ రామారావు, ఎస్సై బాలుముని కి రాబడిన సమాచారం మేరకు, తమ సిబ్బందితో కలిసి స్థానిక హనుమాన్ సర్కిల్, రోడ్డులో గల పెట్రోల్ బంకు వద్ద, ముద్దాయి అయిన అదేప్ప ను అరెస్టు చేసి, రిమాండ్ నిమిత్తం స్థానిక జే ఎఫ్ సీ ఎం, కోర్టు నందు హాజరు పరచడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి బి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజల శాంతిభద్రతలే మా యొక్క ముఖ్య ఉద్దేశమని, అసంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, మరియు చిన్నచిన్న విషయాలకై గొడవలు పడి, మా జీవితాలను నాశనం చేసుకోవద్దని, కుటుంబ సభ్యులతో నిత్యం కలిసి మెలిసి ఉండాలని, మరియు మట్కా, పేకాట, గంజాయి, మరియు ఇతరత్రా అసాంఘిక కార్యకలాపాల గురించి, ప్రజలకు ఎవరికైనా తెలిస్తే, వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని డీఎస్పీ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

గర్షకుర్తికి సింగిల్ విండో మంజూరు

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గంగాధర మండల కాంగ్రెస్ నాయకులు



చొప్పదండి : కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) మంజూరు చేయించినందుకు చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గర్షకుర్తి మరియు పరిసర గ్రామాల రైతులు ఎదుర్కొంటున్న విత్తనాలు, ఎరువులు మరియు వ్యవసాయ రుణాల సమస్యలను గుర్తించి, ప్రత్యేక చొరవతో సింగిల్ విండోను మంజూరు చేయించడం ఎమ్మెల్యే రైతు పక్షపాత వైఖరికి నిదర్శనమని కొనియాడారు. ఈ నూతన సహకార సంఘం ఏర్పాటుతో తమ ప్రాంత రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, వ్యవసాయ సేవలు మరింత చేరువవుతాయని హర్షం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు మండల కాంగ్రెస్ శ్రేణులు మరియు గ్రామ రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ చిరు సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రొమాల రమేష్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిరుత మంగ,బ్లాక్ అధ్యక్షురాలు తోట సంధ్య,సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ముద్దం నగేష్,సర్పంచ్ లు రేండ్ల శ్రీనివాస్,బీర్ల ఆనంద్,రాచమల్ల రవి,గుండవేని లావణ్య తిరుపతి,గుడి రజిని ప్రవీణ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కంకణాల రాజ గోపాల్ రెడ్డి, చిప్ప చక్రపాణి,గుండా రాజేశం,పొత్తూరి ప్రభాకర్,అత్తపురం తిరుపతి,అన్నల్దాస్ శ్రీను,కడారి కుమార స్వామి,చిందం శ్రీధర్,మల్లికార్జున్,సాయిని ఐలయ్య,నరేష్,సుధాకర్, రామంచ రాజు మహిళా కాంగ్రెస్ నాయకులు భారతి,కవిత,రమ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల పేరుతో ఆశలు..

మూడేళ్లయినా అమలుకు నోచుకోని హామీలు

వృద్ధులు, వితంతువుల పింఛన్లు రూ.2 వేల నుంచి రూ.4 వేలకు.. దివ్యాంగుల పింఛన్ రూ.4,016 నుంచి రూ.6 వేలకు పెంచుతామన్న కాంగ్రెస్ హామీ ఏమైంది?

మూడేళ్లు గడుస్తున్నా అమలుకు నోచుకోలేదని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విమర్శ.

గోదావరిఖని : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పేదల జీవితాల్లో భరోసా నింపుతామని చెప్పిన కాంగ్రెస్ నాయకత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ల పెంపు విషయంలో ఎందుకు మౌనం వహిస్తోందని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా ఆసరా పింఛన్లను పెంచుతామని ప్రకటించి ప్రజల్లో ఆశలు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం, దాదాపు మూడేళ్లు గడుస్తున్నా ఆ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. పింఛన్ పెరుగుతుందని ఎదురుచూస్తున్న రామగుండం నియోజకవర్గంలోని పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు నిరాశే మిగిలిందని పేర్కొన్నారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆసరా పింఛన్ పథకాన్ని ప్రవేశపెట్టి వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించారని చందర్ గుర్తుచేశారు. గతంలో అతి తక్కువగా ఉన్న పింఛన్ మొత్తాలను పెంచి, ముఖ్యంగా దివ్యాంగులకు అందించే పింఛన్ను రూ.500 నుంచి రూ.4,016కు పెంచిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల్లో భాగంగా చేయూత పథకం కింద వృద్ధులు, వితంతువుల పింఛన్లను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు, దివ్యాంగుల పింఛన్లను రూ.4,016 నుంచి రూ.6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చిందని చందర్ తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయడంలో జాప్యం చేయడం ద్వారా పింఛన్దారుల ఆశలను నిరాశకు గురిచేస్తోందని విమర్శించారు. మూడేళ్ల పాలన గడుస్తున్నా దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ అందించకపోవడంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

బద్ధిపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొత్తపల్లి : బద్ధిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ తాండ్ర శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మంగళరపు కొమురయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్, గ్రామ రైతులు పాల్గొన్నారు. రైతులు తమ ధాన్యాన్ని మధ్యవర్తులకు అమ్ముకుండా, ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలని సర్పంచ్ శ్రీనివాస్ సూచించారు.

సీతారాంపూర్ చేయూత పింఛన్లు పంపిణీ

కరీంనగర్ : సీతారాంపూర్ ప్రభుత్వ చేయూత పథకంలో భాగంగా నూతనంగా మంజూరైన పింఛన్ల మంజూరు పత్రాలను 23వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి రాజ్ కుమార్ అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పింఛన్ అందేలా కృషి చేస్తామని, పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు. పింఛన్ మంజూరుకు కృషి చేసిన కార్పొరేటర్కు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ సిసిఐ హ్యూమన్ రైట్స్ మహిళ వర్కింగ్ చైర్మెన్ పాదం అజంత పటేల్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అండెం ప్రభాకర్, దుర్గం శివ, మహిళా సమాఖ్య రిసోర్స్ పర్సన్స్ కవిత, లావణ్య, వసంత, మిట్ట కుమార్ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

తాండూర్ కస్తూరిబాలో న్యాయమూర్తి తనిఖీ

పప్పుల నాణ్యతపై అసంతృప్తి.. ప్రొవిజన్ సరఫరా జాప్యంపై ఆరా

తాండూర్ : బెల్లంపల్లి కోర్టు న్యాయమూర్తి శ్రాంతి సోని తాండూర్ కస్తూరిబా బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించడంతో పాటు వంటగదిని సందర్శించి భోజన ఏర్పాట్లు, ప్రొవిజన్ సరఫరా వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారికి అందిస్తున్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు.వంటల్లో ఉపయోగిస్తున్న పప్పుల నాణ్యత సరిగా ఉండటం లేదని విద్యార్థినులు న్యాయమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ప్రొవిజన్ సరఫరాలో జాప్యం వల్ల పాఠశాల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు వివరించారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు, సరుకుల సరఫరాలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఓ జే.కవిత,సీనియర్ న్యాయవాదులు జి.కె.ఎస్. ఠాకూర్,ఎల్. రమ్య,ఏ. శివకుమార్,ఎం. శ్రీనివాస్,జూనియర్ న్యాయవాదులు గౌతమి, ఎన్. సంగీత, ఉమారాణి, డీ ఎల్ ఎస్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో బాలికల భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలిలి



ప్రొద్దుటూరు, నవంబర్ 18, (సీమవార్త): ఊటుకూరు వెంకటసుబ్బయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల పట్ల జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి పి. సుబ్బరాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి పీటర్ మాట్లాడుతూ, ఈ వ్యవహారంలో విద్యాశాఖ అధికారుల స్పందనపై పలు సందేహాలు ఉన్నాయని, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు. విద్యార్థినులకు న్యాయం చేయడంతో పాటు పాఠశాలల్లో బాలికల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డిప్యూటీ డీఈఓ, ప్రధానోపాధ్యాయుల పాత్రపైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి తౌసిఫ్, కోశాధికారి నాని, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి జహీర్ తదితరులు పాల్గొన్నారు.

పరిషత్ విజేతలతో పరిటాల సునీత..!!



అనంతపురం నవంబర్ 18 సీమ వార్త.

ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికలపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత టిడిపి నేతలకు దిశా నిర్దేశం చేశారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్ మరియు రాప్తాడు మండలాల్లో నూతనంగా ఎన్నికైన జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులతో ఆమె అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. గురువారం ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో జరగనున్న మండల కో–ఆప్షన్ సభ్యుల ఎంపిక, నూతన ఎంపీటీసీ సభ్యుల పదవీ స్వీకార ప్రమాణ కార్యక్రమం మరియు ఎంపీపీ, వైస్ ఎంపీపీల ఎన్నికల ప్రక్రియపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. ప్రమాణ స్వీకారోత్సవం, ఎంపీపీ, వైస్ ఎంపీపీల ఎన్నికల ప్రక్రియను అత్యంత ప్రశాంతంగా, సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. పార్టీ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థుల ఎంపికకు ప్రజా ప్రతినిధులంతా కట్టుబడి ఉండాలన్నారు. ఎక్కడా చిన్నపాటి పొరపాట్లకు కూడా తావివ్వకుండా ఎన్నికల నిబంధనలను పాటిస్తూ ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించారన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజు నుంచే ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని నూతన ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులకు ఆమె సూచించారు.

సనప గ్రామంలో వైసీపీకి భారీ షాక్

ఆత్మకూరు మండలంలో వైసిపి కి గట్టి షాక్ తగిలింది. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ఎమ్మెల్యే పరిటాల సునీత నాయకత్వంపై నమ్మకంతో ఆత్మకూరు మండలంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో సనప గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సనప గ్రామానికి చెందిన వైసీపీ ముఖ్య నాయకులు వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. రాప్తాడు నియోజకవర్గ వైసీపీ పోలింగ్ బూత్ లెవెల్ ఇంచార్జి గంగుల గోపాల్ రెడ్డితో పాటు కురుబ వెంకటార్జున, కురుబ సిద్దయ్య, కురుబ రమేష్ తదితరులు ఎమ్మెల్యే పరిటాల సునీత సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం ఉంటుందని, గ్రామ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఆమె సూచించారు.

సాయి నామ స్మరణతో.....పులకించిన పుట్టపర్తి..!!

-మొదటిపేజీ తరువాయి



సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్.జె. రత్నాకర్ సంయుక్తంగా రథాన్ని లాగి శ్రీకారం చుట్టారు. రథయాత్ర ప్రశాంతి నిలయం గోపురం గేటు వరకు వైభవంగా సాగింది. రథోత్సవం అనంతరం ముగ్గురు ప్రముఖులు బాబా వారి మహాసమాధిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణలో పాల్గొని స్వయంగా ప్రసాదాలను పంపిణీ చేశారు. బాబా వారు అందించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే పంచమూల్యాలు నేటికీ కోట్లాదిమందికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. విద్య, వైద్యం, తాగునీటి రంగాల్లో ఆయన సేవలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయి. మొత్తంగా విశేష పూజలు, రథోత్సవం, అన్నప్రసాద వితరణతో బాబా 101వ జయంతి వేడుకలకు అపూర్వ ఆధ్యాత్మిక ఆరంభం లభించింది.

లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ ఆధ్వర్యంలో కర్నూలు లో రక్తం దానం



గుంతకల్ నవంబర్ 18 సీమా వార్త గుంతకల్ బుధవారం రోజున కర్నూలు జిల్లా లో మెడిక్యూర్ హాస్పిటల్ లో మెహబూబ్ భాష అనే పేషెంట్ కు బి పాజిటివ్ రక్తం అవసరశీ కాగా, లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ముఖ్య సభ్యుడు ఆదోని దగ్గర కమ్మరచేడు నజీర్ గారిని సంప్రదించగా రక్తదాత బి పాజిటివ్ కమ్మరచేడు దాదా పీర్ సాబ్ మరియు సిద్ధారాం కి సమాచారం ఇవ్వగా ఇద్దరు రక్తదాతలు వెంటనే స్పందించి కర్నూల్ జిల్లాకి వెళ్లి అక్షయ్ బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు రక్తదానం చేసిన దాదా పీర్ కి సిద్ధిరాం కి మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున నిండు నూరేళ్లు ఆయుషు ఆరోగ్యం బాగుండాలని,మనస్ఫూర్ గా,కోరుకుంటున్నామన్నరు. ఈ సందర్భంగా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని మేము పిలిచిన వెంటనే రక్తదానం చేయడానికి వస్తున్న ప్రతి ఒక్క రక్తదాతకు పేరుపేరునా పాదాభివందనమని తెలియజేశారు.

పులిగుట్టపల్లి పెద్ద తండా వైయస్సార్సీపి సర్పంచ్ అభ్యర్థిగా లక్ష్మణ్ నాయక్ నామినేషన్ దాఖలు



గుంతకల్ నవంబర్ 18 సీమా వార్త గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు పులిగుంటపల్లి పెద్ద తండా వైఎస్ఆర్సిపి సర్పంచ్ అభ్యర్థి లక్ష్మానాయక్ ఈరోజు నామినేషన్ వేయడం జరిగింది. అలాగే పులిగుంటపల్లి పెద్ద తండా గ్రామ ప్రజలు భారీ ఎత్తున నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని లక్ష్మణ నాయక్ గెలుపు కోసం పని చేస్తామని అలాగే లక్ష్మనాయక్ గారు మాట్లాడుతూ నన్ను గ్రామ ప్రజలు నాపై నమ్మకం ఉంచి నాకు అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు మరియు గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు గ్రామంలో ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరికి గ్రామ అభివృద్ధికి తోడు అవుతానని చెప్పడం జరిగింది భారీ మెజార్టీతో నన్ను గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది ఈ నామినేషన్ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవింద నాయక్ మరియు మాజీ సర్పంచ్ వెంకటేష్ నాయక్ గ్రామ అధ్యక్షులు లక్ష్మణ నాయక్ చిన్న స్వామి నాయక్ మాజీ వైస్ సర్పంచ్ గోపాల్ నాయక్ రామాంజనేయ శ్రీనివాసులు నాయక్ నారాయణస్వామి నాయక్ రంగానాయక్ రత్న నాయక్ తిరుమల నాయక్ వెంకట నాయక్ కిష్టానాయక్ శ్రీకాంత్ నాయక్ తదితర గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలు తదితరులు భారీ ఎత్తున పాల్గొనడం అయినది.

మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని విద్యుత్ మీటర్ రీడర్ల వినతి



మడకశిర నవంబర్ 18 సీమ వార్త నియోజకవర్గంలో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్లు తమకు రావాల్సిన పెండింగ్ వేతనాలను సకాలంలో చెల్లించాలని కోరుతూ బుధవారం ఉన్నతాధికారులకు వినతిపత్రం సమర్పించారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్ఏఓ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ని , మడకశిర ఏడిఈ ని కలిసి తమ సమస్యలను విన్నవించారు. ప్రధాన సమస్యలు అధికారుల స్పందన వేతనాల జాప్యం కాంట్రాక్టర్ సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మీటర్ రీడర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలల బకాయిలు సెప్టెంబర్,అక్టోబర్ నెలలతో పాటు ఈ నెల నవంబర్ కూడా కలిపి మొత్తం మూడు నెలల జీతాలు పెండింగ్లో ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సానుకూల హామీ దీనిపై జిల్లా ఎస్ఏఓ సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే రెండు నెలల వేతనం ఇప్పించేందుకు చర్యలుతీసుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులోనైనా కాంట్రాక్టర్ ద్వారా ప్రతినెలా సకాలంలో జీతాలు అందేలా చూడాలని మీటర్ రీడర్లు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్లు బాబా, శ్రీరామ్ రెడ్డి, శశిధర్, చాంద్ బాషా, మహబూబ్ బాషా, లోకేష్, ముద్దుకృష్ణ, మంజునాథ్, సనావుల్లా, నాగరాజు, సతీష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సీనియర్ పాత్రికేయుడు ఏకగ్రీవ ఎంపిక



మడకశిర నవంబర్ 18 సీమ వార్త నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం ముత్తుకూరు పంచాయతీ టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా సీనియర్ పాత్రికేయుడు షబ్బీర్ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. సుదీర్ఘకాలంగా పాస్తికేయ వృత్తిలో కొనసాగిన షబ్బీర్ ప్రజాసేవలో చేయడానికి ముందుకు రావడంతో టిడిపి నాయకులు షబ్బీర్ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎంపిక చేసి ముత్తుకూరు పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపిక చేసిన షబ్బీర్ మాట్లాడుతూ పంచాయతీ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేయడానికి సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో పాత్రికేయ వృత్తిలో మండల వ్యాప్తంగా ప్రజాసేవ కార్యక్రమాలు కొనసాగించడం జరిగిందని తనకు ఈసారి ముత్తుకూరు పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రజలందరూ ఎంపిక చేయడంతో వారికి సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.